https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 108 | కర్నూలు | ఆదివారం 31-05-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. షేర్, సబ్‌స్క్రైబ్, లైక్.



# హైబ్రిడ్ విధానంలో మహానాడు విజయవంతం

### కృషి చేసిన నేతలను అభినందించిన చంద్రబాబు



అమరావతి,మే30(శ్రీచక్ర) తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించిందని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహానాడును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు విజయంపై టీడీపీ జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో మహానాడు కార్యక్రమం నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణ టీడీపీ సీనియర్ నేత బక్కని నర్సింహులు చేసిన కొన్ని వ్యాఖ్యలు సరికావు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే.. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు. టీడీపీ పుట్టిందే తెలంగాణ గడ్డపై, తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది. టీడీపీ ఆవిర్భావం తర్వాత తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు పడ్డాయి. తెలంగాణలో ఉత్సాహంగా మహానాడు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. మహానాడులో ఆమోదించిన 33శాతం మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని అన్నారు.

# జిందాల్ తరహాలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు

### సాంకేతికతతో సాధ్యాసాధ్యాలను పరిశీలించండి
### గోదావరి కాలుష్యాన్ని తొలగించేందుకు యత్నం
### పల్నాడులో పర్యటించి జిందాల్ ప్లాంట్‌ను పరిశీలించిన పవన్



పల్నాడు,మే30(శ్రీచక్ర) :జిందాల్ పరిశ్రమ తరహాలోనే గోదావరి నదీ కాలుష్యాన్ని అరికట్టేందుకు సాంకేతికతను ఎలా అనుసంధానం చేయవచ్చో పరిశీలించాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో చెత్తను వేరు చేసి, దాన్ని విద్యుత్ తయారీకి ఉపయోగించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్రంలో రోజూ ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా మరిన్ని 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్ల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పల్నాడు జిల్లా కొండవీడు పరిధిలోని జిందాల్ 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో చెత్తను సేకరించడం దగ్గర నుంచి బాయిలర్‌లో అది బూడిదగా మారే వరకూ.. పక్రియను ఆసక్తిగా పరిశీలించారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ విధానంపై ప్లాంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు, ఎ÷-లాంట్ నిర్వాహకులకు ఉప ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందుకోసం దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా పేరొందిన 'ఇండోర్ మోడల్' తరహాలో చెత్తను పద్ధతిగా, పారదర్శకంగా వేరు చేసేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు.. ప్లాంట్ అధికారులు ఉప ముఖ్యమంత్రికి అంతర్జాతీయ, జాతీయ స్థాయి గణాంకాలను వివరించారు. సింగపూర్‌లో మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో 2.8 శాతం కేవలం ఇలాంటి చెత్త ప్లాంట్ల నుంచే లభిస్తోందని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ గ్రిడ్‌తో ఈ వ్యర్థ ఆధారిత విద్యుత్ ప్లాంట్ల అనుసంధానం చాలా అద్భుతంగా ఉందని అధికారులు ప్రశంసించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సరఫరా వృథా శాతం అత్యంత తక్కువగా ఉండటం విశేషమని డిప్యూటీ సీఎంకు ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు.

# ధవళేశ్వరం ఆయకట్టు రైతులకు శుభవార్త

### నేటినుంచి నీటి విడుదలకు నిర్ణయం
### నీటిపారుదల సలహామండలి భేటీలో నిర్ణయం
### మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి



కాకినాడ,మే30(శ్రీచక్ర) : మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రైతులు ఖరీఫ్‌కు సన్నద్ధం అవుతున్నందన నీటిని విడుదల చేస్తామని అన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. ఈ మేరకు నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు.

# ఏపీకి అరుదైన ఘనత..

### దేశంలో తొలిసారి PM-SETU పథకం అమలు

అమరావతి(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అరుదైన ఘనత లభించింది. దేశంలోనే తొలిసారిగా ఖఓ-ూఇఐ పథకం అమలు చేయనున్న రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఈ మేరకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ స్టీరింగ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం ఐటీఐ క్లస్టర్‌కు సంబంధించిన 'స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్'కు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో విశాఖ ఐటీఐల రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. ప్రముఖ ఉక్కు దిగ్గజం ఆర్సెలార్ మిట్టల్ భాగస్వామ్యంతో ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. జాతీయ స్థాయిలో రూ.60,000 కోట్ల బడ్జెట్‌తో చేపడుతున్న ఈ కార్యక్రమంలో మొదటి దశలోనే ఆంధ్రప్రదేశ్ ముందంజ వేసింది. విశాఖ ఐటీఐల అభివృద్ధికి అకడమిక్ భాగస్వామిగా ఔంటఇఅఊ సంస్థ కూడా రంగంలోకి దిగింది. ఈ ప్రాజెక్టులో 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌ను అమలు చేయనున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఐటీఐ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక శిక్షణ అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులకు నేరుగా పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఖఓ-ూఇఐ లక్ష్యంగా కేంద్రం పేర్కొంది. 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనలో భాగంగా ప్రభుత్వ ఐటీఐలను బలోపేతం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఏపీ బాటలోనే నడవడానికి మరో 12 రాష్ట్రాలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. వేగంగా టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని కేంద్ర వర్గాలు వెల్లడించాయి.



# సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవ ఎన్నిక




బెంగళూరు: (శ్రీచక్ర) కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ) పగ్గాలు చేపట్టడానికి మార్గం సుగమమైంది. శనివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో కర్ణాటక అసెంబ్లీ కాన్ఫరెన్స్ హాల్లో కాంగ్రెస్ లిజిస్లేచర్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ పేరును సిద్ధరామయ్య ప్రతిపాదించారు. ఎమ్మెల్యేలు సమర్థించడంతో ఏకగ్రీవంగా డీకే ఎన్నిక జరిగింది. పార్టీ కేంద్ర పరిశీలకుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. సీఎల్పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు పార్టీ కర్ణాటక వ్యవహారాల ఇన్‌చార్జి రణ్‌దీప్ సూర్జేవాలా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు.దీనికి ముందు సీఎల్‌పీ సమావేశానికి డీకే బయలుదేరినప్పుడు.. ఆయన అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకున్నారు. ముఖ్యమంత్రిగా ఈనెల 3న ప్రమాణస్వీకారం చేయనున్నారా అని మీడియా అడిగినప్పుడు 'థర్డ్ థర్డ్' అంటూ డీకే సమాధానమిచ్చారు. అనంతరం సీఎల్పీ సమావేశం కోసం విధాన సౌధకు చేరుకున్నారు. విధానసౌధ మెట్లకు నమ్మస్కారం చేసిన అనంతరం లోపలకు అడుగుపెట్టారు.

# మంత్రాలయంలో విషాదం..

### ఈతసరదాకు వెళ్లి తుంగభద్ర నదిలో ఐదుగురు గల్లంతు- ఒకరు సురక్షితం..
### ఒక్కరి మృతదేహం లభ్యం- మిగిలిన వారి కోసం గాలింపు
### సత్యనారాయణ వత్రం పూజకు వచ్చి మృతు వాడిలోకి



మంత్రాలయం , మే 30, (శ్రీచక్ర ): తుంగభద్ర నదిలో స్నానానికి వెళ్ళి ఐదుగురు గల్లంతైన విషాద ఘటన నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు , కుటుంబ సభ్యుల తెలిపిన వివరాలు ప్రకారం మంత్రాలయం లోని పాత ఊరిలో ఉన్న కలప్పచారి ఇంట్లో ఆదివారం సత్యనారాయణ వత్రం పూజ కార్యక్రమానికి పాల్గోనేందుకు ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన శ్రీనివాసచార్ జయ ధనుష్ , కర్నూలు కు చెందిన సతీష్ చంద్ర , యువన్ చంద్ర వారి సతీమణి , ఉరవకొండ చెందిన సంధ్య , మంత్రాలయానికి చెందిన రాఘవేంద్ర , కుటుంబ సభ్యులతో మంత్రాలయం కు వచ్చారు .సాయంత్రం తుంగభద్ర నదిలో రాఘవేంద్ర , సంధ్య , యువన్ చంద్ర , సతీష్ చంద్ర లు సరదాగా ఈత కోసం వెళ్ళి యువన్ చంద్ర అనే బాలుడు(5) నీటి ప్రవాహ వేగానికి కొట్టుకొని పోగా రాఘవేంద్ర ,(25) సంధ్య ,(21) ధను(22) ,సతీష్ (36) రక్షించేందుకు వెళ్ళి గల్లంతు ఆయ్యారు. అయితే అందులో ఆదోనికి చెందిన అపర్ణ అనే మహిళ సురక్షితంగా బయట పడింది. విషయం తెలుసుకున్న సిఐ దస్తగిరిబాబు , ఎస్ఐ లు మల్లికార్జున , ఎర్రన్న మాధవరం ఎస్ఐ విజయకుమార్ , ఆగ్నిమాపక ఎస్ఐ రామాంజినేయులు సంఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బంది , మంత్రాలయం పోలీసులు , స్థానిక గంగపుత్రులు తో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ధనుష్ (22) మృతదేహం లభ్యం అయింది. చీకటి పడడంతో మిగిలిన వారి కోసం ఉదయం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న శ్రీమఠం మేనేజర్ తుంగభద్ర నదిలో ఐదుగురు గల్లంతయ్యారని సమాచారం తెలుసుకున్న రాఘవేంద్రస్వామి మఠం మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకొని మంత్రాలయం సిఐ దస్తగిరిబాబు ని జరిగిన ప్రమాదంపై ఆరా తీశారు. అనంతరం గల్లంతైన వారి కుటుంబాలకు ధైర్యంగా ఉండాలన్నారు. ప్రమాదం పై విచారణ వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న డిఎస్పీ భార్గవి.. విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి తుంగభద్ర నది దగ్గర సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గల్లంతైన ఐదుగురు వివరాలను అడిగి తెలుసుకున్నారు.





# సంపాదకీయం

## డేటా సెంటర్ల వెనుక రెండో కోణం...

ప్రస్తుత ప్రపంచంలో కృత్రిమ మేధ మౌలిక సదుపాయాలు కూడా రహదార్లు, ఓడరేవుల వంటి వ్యూహాత్మక జాతీయ ఆస్తులుగా మారుతున్నాయి. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, రాబోయే ఐదేళ్లలో భారతదేశంలోని డేటా సెంటర్లలో దాదాపు 7 లక్షల గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లను మోహరించే అవకాశం ఉంది. ఇది దాదాపు 23 బిలియన్ డాలర్ల పెట్టుబడి అవకాశాన్ని సృష్టిస్తుంది. దేశంలో ఎఐ స్వీకరణ, డేటా సెంటర్ల విస్తరణ అనేది ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని తెరిచింది. 2025 లో 1.6 గిగావాట్ల (జిడబ్ల్యు)గా ఉన్న భారత్ నిర్మిత డేటా సెంటర్ సామర్థ్యం, 2030 నాటికి దాదాపు 5 జిడబ్ల్యుకు చేరుకుంటుందని అంచనా. దీని వలన దాదాపు 25 బిలియన్ డాలర్ల మూలధన పెట్టుబడి అవసరమవుతుంది. 2024లో 10 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశపు ఎఐ మార్కెట్, 39 శాతం సమ్మేళన వార్షిక వృద్ధిరేటు (సిఏజిఆర్)తో 2032 నాటికి 131 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. ఇతర అంచనాల ప్రకారం, కృత్రిమ మేధ భారత ఆర్థిక వ్యవస్థకు 2035 నాటికి 1.7 ట్రిలియన్ డాలర్లను జోడించగలదని ప్రభుత్వ అంచనా: ప్రస్తుతం భారతదేశపు టెక్నాలజీ రంగంలో 60 లక్షల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. గత పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, 2024లో ప్రారంభించిన 'ఇండియా ఎఐ మిషన్' కింద ఇప్పటికే సుమారు 38,231 జిపియులు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ జిపియులు భారతీయ స్టార్టప్‌లు, అకాడమియాకు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంచబడుతున్నాయి. ఇది కొత్త రకాల ఉద్యోగాల సృష్టికి అలాగే దేశీయ పరిశోధనలను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. ఎఐ యుగంలో జిపియులు పారిశ్రామిక యంత్రాలతో సమానంగా మారుతున్నాయి. పెద్దఎత్తున కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలకు లభ్యత కలిగిన దేశాలు ఎఐ మోడల్ డెవలప్‌మెంట్, డిఫెన్స్ టెక్నాలజీలు అలాగే ఎంటర్‌ప్రైజెస్, ఆటోమేషన్‌లో అసమాన ప్రయోజనాలను పొందగలవు. అదే సమయంలో, ప్రతి మౌలిక సదుపాయాల విస్తరణ వలే, ఎఐ డేటా సెంటర్లకు కూడా తీవ్రమైన సవాళు ఉన్నాయి. ఎఐ డేటా సెంటర్లు చాలా ఎక్కువ విద్యుత్తును వినియోగించుకుంటాయి. 2030 నాటికి భారతదేశంలో డేటా సెంటర్ లోడ్ 1.2 జిడబ్ల్యు నుండి 4.5 జిడబ్ల్యుకు అవసరమవుతుందని, ఎఐ-డ్రివెన్ ఫెసిలిటీలు మాత్రమే సంవత్సరానికి అదనంగా 40 50 టెరావాట్ -గంటల (టిడబ్ల్యుహెచ్) విద్యుత్తును వినియోగించగలవని అంచనా. డేటా సెంటర్లు 2030 నాటికి భారతదేశం మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో దాదాపు 5 శాతాన్ని వినియోగిస్తాయని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. దాదాపు 13.5 జిడబ్ల్యు వరకు ఎలక్ట్రిసిటీ డిమాండ్ ను చేరుకోవచ్చు. ప్రస్తుత ఎలక్ట్రిసిటీ గ్రిడ్‌పై ఈ ఒత్తిడి, భారీ స్థాయి విద్యుత్ కోతలకు లేదా వోల్టేజ్ అస్థిరతకు కారణం కావచ్చు. డేటా సెంటర్లు అధిక ఉష్ణోగ్రతను నియంత్రించుకోవడానికి భారీ మొత్తంలో నీటిని ఉపయోగిస్తాయి. 2024లో భారతదేశపు డేటా సెంటర్లు సుమారు 150 బిలియన్ లీటర్ల నీటిని వినియోగించుకున్నాయి. అలాగే 2030 నాటికి ఈ సంఖ్య 358 బిలియన్ లీటర్లకు దాదాపు రెట్టింపు లేదా మూడు రెట్లు అవుతుంది. ఒక్క డేటా సెంటర్ రోజుకు సుమారు 20 లక్షల లీటర్ల నీటిని ఉపయోగించే అవకాశం ఉంది. ఇప్పటికే తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్న భారతదేశంలో, ఇది స్థానిక జలాశయాలను మరింత దెబ్బతీస్తుంది. పెద్ద నగరాల్లో డేటా సెంటర్లు కేంద్రీకృతమై ఉండటం వలన ఈ నీటి సంక్షోభం మరింత తీవ్రమవుతుంది. కార్బన్ ఉద్గారాలతోపాటు, ఇంకా పర్యావరణానికి ఇతర నష్టాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇ -వేస్ట్ ఉత్పత్తి చేసే దేశం. జిపియులు అలాగే ఎఐ హార్డ్‌వేర్ ర్యాపిడ్ రీప్లేస్‌మెంట్ ఎలక్ట్రానిక్ వేస్ట్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. అంతేకాకుండా, దక్షిణాసియాలో చాలా వరకు ఎఐ విస్తరణ దృశ్యాలు ఇప్పటికీ స్థిరత్వ పరిగణనలను పూర్తిగా విడిచిపెడుతున్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోని 20 శాతం డేటాను సృష్టిస్తుండగా, ప్రపంచంలోని డేటా సెంటర్లలో కేవలం 3 శాతం మాత్రమే ఇక్కడ ఉన్నాయి. ఇది పెద్ద వృద్ధి అవకాశాన్ని సూచిస్తుంది. కానీ భారీ మౌలిక సదుపాయాల పెట్టుబడులు అవసరమవుతాయి. వాణిజ్య దృక్కోణం నుండి, ఇది లాభదాయకంగా కూడా ఉంటుంది. పెద్ద- స్థాయి జిపియు మోహరింపులు 25.5 శాతం నుండి 28 శాతం వరకు అంతర్గత రాబడి రేటును సృష్టించగలవు. ఇది పెట్టుబడిని ఆకర్షిస్తుంది. వచ్చే ఐదేళ్లలో దేశంలో డేటా సెంటర్ కెపాసిటీ సుమారు 1.6 జిడబ్ల్యు నుండి 5 జిడబ్ల్యుకు చేరుకోబోతోంది. ఇది పెట్టుబడిదారులు అలాగే టెక్నాలజీ సంస్థలకు ఒక సువర్ణ అవకాశం కూడా. మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జాతీయ వార్తలు వార్తల వీడియోలు భారతదేశం తన డేటా సెంటర్ సామర్థ్యాన్ని విస్తరించడం ద్వారా తన కృత్రిమ మేధ లక్ష్యాలను సాధించాలనుకుంటోంది. ఇది అమలు చేయబడిన భారీ పెట్టుబడులు నిస్సందేహంగా ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపజేస్తాయి, సాంకేతిక రంగాన్ని ముందుకు నడిపిస్తాయి. అయితే, దీని కోసం అధిక విద్యుత్, భారీ మొత్తంలో నీటి వినియోగం వల్ల కలిగే సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కోవడం చాలా అవసరం. భారతదేశం 2030 నాటికి 50 శాతం పునరుత్పాదక ఇంధన లక్ష్యాన్ని చేరుకున్నప్పటికీ, ఎఐ వృద్ధి ఆ ఇంధన పునాదులను పరీక్షించనుంది. అదే విధంగా, తీవ్ర నీటి కొరత ఉన్న దేశంలో, సాంప్రదాయ జల శీతలీకరణ ప్రత్యామ్నాయాలు ఇకపై సాధ్యం కాకపోవచ్చు.

# జిల్లాలో పరిశ్రమల స్థాపన వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, మే 30 (శ్రీచక్ర): జిల్లాలో పరిశ్రమల స్థాపన వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి 40 ఎంఓయులు చేసుకోవడం జరిగిందని, ఇందులో 35 పరిశ్రమలకు సంబంధించి భూమి సందర్శన పూర్తయిందన్నారు..11 పరిశ్రమలకు శంకుస్థాపనలు జరిగాయని, మిగిలిన వాటికి కూడా శంకుస్థాపనలు అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పెండింగ్ లేకుండా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి 11, ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ నుండి ఒకటి పెండింగ్లో ఉన్నాయని, వీటికి గడువు లోపల అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకం కింద లబ్దిదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఎల్డీఎం ను ఆదేశించారు. అదే విధంగా పీఎంఈజిపి కింద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన రుణాలను మంజూరు చేయించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారి, ఎల్డీఎం లను ఆదేశించారు.ఎమ్ఎస్ఎంఈలకు సంబంధించి అవగాహన కల్పించి, ఎక్కువ మంది పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే విధంగా ప్రజలను ప్రోత్సహించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద 6 క్లైములకు రూ.80.45 లక్షలు మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపిందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పరిశ్రమల శాఖ డిడి జవహర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ కుమార్ రెడ్డి, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# అభివృద్ధి, పరిశుభ్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం:మైనార్టీ అధ్యక్షుడు ఫిరోజ్



కర్నూలు, మే 30 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని 33వ వార్డులో నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రతి వారం ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. "ఒక రాష్ట్రం?ఒక పరిశుభ్రత లక్ష్యం" నినాదంతో నిర్వహిస్తున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ ద్వారా పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలు కూడా భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు.

# ఎస్ఐఆర్-2026ను పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలి

- అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించాలి
- ఓటర్ల జాబితా శుద్ధీకరణలో నిర్లక్ష్యానికి తావులేదు
- డూప్లికేట్, అనర్హ ఓటర్ల నమోదును అరికట్టాలి
- బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ పూర్తి చేయాలి
- క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారంలో పారదర్శకత పాటించాలి
- ఎస్ఐఆర్ ప్రక్రియపై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలకు ఎన్నికల సంఘం దిశానిర్దేశం






శ్రీశైలం, మే 30 (శ్రీచక్ర): ఓటర్ల జాబితా ఎన్నికల ప్రక్రియకు పునాదిగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పిస్తూ అనర్హులు జాబితాలో చోటు చేసుకోకుండా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026ను అత్యంత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శులు సంతోష్ కుమార్ దూబే, నవీన్ కుమార్ లు సూచించారు. శనివారం శ్రీశైలంలో నంద్యాల, కర్నూలు, ప్రకాశం, కడప జిల్లాల ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో ప్రత్యేక సమగ్ర సవరణ (ాఎఖీ)-2026 అమలుకు సంబంధించిన సంసిద్ధత, కార్యాచరణ, ఫీల్డ్ స్థాయి విధివిధానాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ శీష్ రామ్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం కార్యదర్శి సంతోష్ కుమార్ దూబె మాట్లాడుతూ ఎన్నికల జాబితా శుద్ధీకరణ నిరంతర ప్రక్రియ అని, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేసి డూప్లికేట్, మరణించిన, వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం -1951లోని సెక్షన్-21 ప్రకారం ఎన్నికల సంఘానికి ప్రత్యేక సంక్షిప్త సవరణ నిర్వహించే అధికారం ఉందని వివరించారు. ఓటరుగా నమోదు కావాలంటే భారతీయ పౌరుడై ఉండటంతో పాటు 18 సంవత్సరాల వయస్సు పూర్తై ఉండాలని, సాధారణ నివాసిగా ఉండాలని, చట్టపరంగా అనర్హతలు లేకుండా ఉండాలని స్పష్టం చేశారు. ఆధార్ కార్డు కేవలం గుర్తింపు పత్రంగా మాత్రమే పరిగణించబడుతుందని, దానిని చిరునామా లేదా పుట్టిన తేదీ రుజువుగా స్వీకరించరాదని తెలిపారు. త్వరలో ప్రారంభమయ్యే ఎన్యుమరేషన్ ప్రక్రియలో బీఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించి ఫారాలు పంపిణీ చేయాలని, తాళం వేసి ఉన్న ఇళ్లను కనీసం మూడు సార్లు సందర్శించి సంబంధిత వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఓటరు అందుబాటులో లేని పరిస్థితుల్లో నిర్దేశిత విధానాలను పాటిస్తూ ఫోటో ఆధారాలు, సందర్శన వివరాలు నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలు, ఫోటోలు, అనుబంధ పత్రాల సేకరణలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, లైవ్ ఫోటోలు సేకరించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఫారాల స్కానింగ్ సమయంలో సంతకాలు, వివరాలు స్పష్టంగా ఉండేలా చూసుకోవాలని, నిర్లక్ష్యం వల్ల భవిష్యత్తులో వివాదాలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న అనామలీలను గుర్తించి సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. డెమోగ్రాఫిక్ సిమిలారిటీ ఎంట్రీలు, బహుళ నమోదులు, తప్పు వివరాల నమోదు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. బీఎల్ఓ యాప్, ఈఆర్ఓ లాగిన్‌లలో కనిపించే హెచ్చరికలను నిర్లక్ష్యం చేయకుండా పరిశీలించాలని ఆదేశించారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా తయారీలో రేషనలైజేషన్ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని, ఓటర్లు తమ పోలింగ్ కేంద్రానికి సమీపంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారంలో న్యాయబద్ధత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. దరఖాస్తుల ఆమోదం లేదా తిరస్కరణ సమయంలో సరైన కారణాలు నమోదు చేయాలని, ప్రతి నిర్ణయం ఎన్నికల సంఘానికి సమర్పించే డిజిటల్ అఫిడవిట్‌తో సమానమని గుర్తుంచుకోవాలన్నారు. అర్హుడైన ఓటరు అనవసరంగా జాబితా వెలుపల ఉండకుండా, అనర్హుడు చొరబడకుండాఅధికారులుబాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. రాజకీయ పార్టీల బీఎల్ఏలతో తరచూ సమావేశాలు నిర్వహించి ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ఏఎస్‌డీ జాబితాలను క్రమం తప్పకుండా పంచుకోవాలని సూచించారు. ఫామ్-6, 7, 8లతో పాటు క్లెయిమ్‌లు, అభ్యంతరాల వివరాలను నిబంధనల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం మరో కార్యదర్శి నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ దేశవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతోందని, ఇప్పటివరకు దాదాపు 60 శాతం ఓటర్ల కవరేజీ పూర్తైందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ఎన్నికల జాబితాల నాణ్యత మెరుగుపడటంతో పాటు ఓటర్ల భాగస్వామ్యం కూడా పెరిగిందని చెప్పారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సందేహాల నివృత్తికి ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను చివరి రోజులకు వాయిదా వేయకుండా ప్రారంభ దశ నుంచే వేగవంతంగా చేపట్టాలని, అవసరమైతే రాజకీయ అనుబంధాలు లేని వాలంటీర్ల సహకారాన్ని వినియోగించుకోవచ్చని సూచించారు. ముందస్తుగా పనులు పూర్తి చేస్తే లోపాలను సరిదిద్దుకునేందుకు తగిన సమయం లభిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీశైలం భూమిపై ఉన్న కైలాసంగా ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక క్షేత్రమని పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్వో) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. ఒకే కుటుంబంలో ఉన్న ప్రతి ఓటరికి ప్రత్యేకంగా ఫారమ్ అందజేయాలని, అనంతరం వాటిని సేకరించి తప్పనిసరిగా డిజిటలైజ్ చేయాలని సూచించారు. ఫారమ్‌లపై ముందుగానే ఫోటో ముద్రించి ఉన్నప్పటికీ తాజా ఫోటోగ్రాఫ్‌ను తప్పనిసరిగా సేకరించాలని, ఫోటో అందుబాటులో లేని సందర్భాల్లో ఃఊబఅ యాప్ ద్వారా మాత్రమే కొత్త ఫోటో తీసి నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. డిజిటలైజేషన్ సమయంలో సంబంధిత ఫోటోను ఎన్యూమరేషన్ ఫారమ్‌కు అనుసంధానం చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బీఎల్ఓలు, బూత్ స్థాయి ఏజెంట్లు పరస్పర సమన్వయంతో పనిచేయడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు వెంటనే బూత్ స్థాయి ఏజెంట్ల నియామకాన్ని పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్ రోజుకు 50 వరకు ఎన్యూమరేషన్ ఫారమ్‌లను సమర్పించే అవకాశం ఉందని, దీనికి ఎటువంటి గరిష్ట పరిమితి లేదన్నారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల దశలో రోజుకు 10 చొప్పున దరఖాస్తులు సమర్పించవచ్చని, అయితే మొత్తం ప్రక్రియలో గరిష్టంగా 30 వరకు మాత్రమే అనుమతి ఉంటుందని వివరించారు. ప్రస్తుతం రెండు రాజకీయ పార్టీలు మాత్రమే బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాయని తెలిపారు. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ 70 నుంచి 75 శాతం వరకు పూర్తయిందని, మిగిలిన అన్‌మ్యాప్డ్ ఓటర్ల వివరాల కోసం భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా సేకరించాలని ఆదేశించారు. ఆధార్ కార్డు కేవలం గుర్తింపు పత్రంగా మాత్రమే పరిగణించబడుతుందని, అది నివాస ధ్రువీకరణ లేదా జనన తేదీ నిర్ధారణ పత్రంగా చెల్లదని స్పష్టం చేశారు. అందువల్ల అన్‌మ్యాప్డ్ ఓటర్ల నుంచి అవసరమైన అనిర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా వెలుపల మిగిలిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎన్యూమరేషన్ ఫారమ్ తిరిగి అందిన తర్వాత మాత్రమే సంబంధిత ఓటరు పేరు ముసాయిదా ఓటర్ల జాబితాలో నమోదు చేయబడుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్, ఇంటర్ ఫలితాలే భవిష్యత్ కెరీర్‌కు పునాది

**ఇంటర్, టెన్త్ లలో 95 శాతం మెరిట్ సాధించిన పోలీసు కుటుంబాల విద్యార్థులకు అభినందన పత్రాలు, బహుమతులు అందజేసిన ... ఎస్పీ విక్రాంత్ పాటిల్**






కర్నూలు, మే 30 (శ్రీచక్ర): 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు కుటుంబాల విద్యార్థులను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో అభినందించారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో 95 శాతానికి పైగా మార్కులు సాధించిన 14 మంది విద్యార్థులను, ఇంటర్మీడియట్ పరీక్షల్లో 95 శాతానికి పైగా మార్కులు సాధించిన 20 మంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. వారి ప్రతిభను గుర్తిస్తూ అభినందన పత్రాలు మరియు ఫాస్ట్‌ట్రాక్ వాచ్‌లను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశలన్నారు. ఈ స్థాయిలో సాధించిన ఫలితాలే భవిష్యత్తులో ఇంజినీరింగ్, మెడిసిన్, సివిల్ సర్వీసెస్, ఉపాధ్యాయులుగా తదితర రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. కష్టపడి చదవడం, లక్ష్యసాధన కోసం నిరంతర శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం విజయానికి ప్రధాన కారణాలని తెలిపారు. టెన్త్, ఇంటర్ తర్వాత కూడా నిర్లక్ష్యం చేయకుండా ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్య ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని, ఉన్నత విద్యాభ్యాసంతో పాటు మంచి ఉద్యోగాలు సాధించి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్, మెడిసిన్, ఇంజినీరింగ్ వంటి రంగాల్లో రాణించి జిల్లా కు , రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు.వి సివిల్, ఏఆర్, హోంగార్డు విభాగాలకు చెందిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది విద్యార్దులు, విద్యార్థినులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డీఎస్పీలు శ్రీ జె. బాబు ప్రసాద్, శ్రీ వెంకట్రామయ్య, శ్రీ ఉపేంద్రబాబు, శ్రీమతి భార్గవి, సీఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, పోలీసు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## చిన్న తనంలోనే క్రీడల్లో పాల్గొంటే క్రమశిక్షణ వస్తుంది - డాక్టర్. శంకర్ శర్మ



కర్నూలు స్పోర్ట్స్, మే 30 (శ్రీ చక్ర ):అనంత స్పీడ్ స్కేటింగ్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు వేడుకలకు డాక్టర్. శంకర్ శర్మ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు స్కేటింగ్ పై శిక్షణ తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్కేటింగ్ ను చిన్న తనంలోనే నేర్చుకునేందుకు ఆసక్తి చూపిన చిన్నారులను వారిని ప్రొత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు. స్కేటింగ్ ఒలంపిక్ గేమ్ కాబట్టి భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల ఆరోగ్యానికి మేలు చేసే హార్మోన్లు విడుదల అవుతాయని వాటి ద్వారా చదువుల్లో రాణిస్తారని తెలిపారు. సమ్మర్ కోచింగ్ లో పాల్గొన్న వారికి డాక్టర్. శంకర్ శర్మ పౌష్టికాహారం అందజేశారు. అనంతరం వేసవి శిక్షణ పోటీల విజేతలకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంత, లక్ష్మీపతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డివైడర్లలో శుభ్రత పనులు చేపట్టాలి: నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు




కర్నూలు, మే 30 (శ్రీచక్ర): నగరంలో రహదారులతో పాటు విభాగిణులు (డివైడర్లు), రహదారుల పక్కన ఉన్న ప్రాంతాలను సైతం శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. శనివారం ఆయన బుధవారపేట, సి.క్యాంపు, అమ్మ హాస్పిటల్ కూడలి ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర సుందరీకరణకు పరిశుభ్రమైన వాతావరణం ఎంతో అవసరమన్నారు. ప్రధాన రహదారులపై ఉన్న డివైడర్లలో పెరిగిన కలుపు మొక్కలు, చెత్తాచెదారం, ఎండిన కొమ్మలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. రోడ్ల పక్కన చెత్త పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, పారిశుధ్య సిబ్బంది కేటాయించిన ప్రాంతాల్లో ప్రతిరోజూ విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని పర్యవేక్షక సిబ్బంది ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువలు, డ్రైన్లలో పూడిక పేరుకుపోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రజలు కూడా చెత్తను రోడ్లపై, డివైడర్లలో వేయకుండా నగర పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## పదవి వీరమణ పొందిన ఎస్సైలు , పోలీసు కానిస్టేబుల్ ను సన్మానించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు. మే 30 (శ్రీచక్ర): సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.ఈ సంధర్బంగా శనివారం పదవి వీరమణ పొందిన కర్నూలు స్పెషల్ బ్రాంచ్ ఎస్సై ఎమ్ . సి . రంగయ్య, ఆదోని ట్రాఫిక్ పియస్ ఎస్సై ఆర్ హెచ్ చంద్రశేఖర్, వెల్దుర్తి పియస్ కానిస్టేబుల్ – టి. నాగభూషణంలను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వారి సేవలను అభినందిస్తూ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను, బహుమతులను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు,ఆర్ ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుండి రావలసిన ప్రయోజనాలను త్వరితగతిన అందించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి






కర్నూలు, మే 30 (శ్రీచక్ర): ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుండి రావల్సిన ప్రయోజనాలను త్వరితగతిన అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు కు సంబంధించి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు పెన్షన్ నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ , ఎస్టీ అత్యాచార కుటుంబ బాధితులకు విడుదలైన నిధులకు సంబంధించిన సీఎఫ్ఎంఎస్ (అఈఓూ) ఐడీల సృష్టిలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఉద్యోగానికి సంబంధించి ఇప్పటికే కొంతమందికి ఉద్యోగాలు ఇచ్చామని, మిగిలిన వారికి కూడా త్వరితగతిన ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ భూముల కేటాయింపుకు సంబంధించి ప్రభుత్వ భూములను గుర్తించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు చేపడుతున్నారని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు త్వరలో సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గృహ స్థలాల కేటాయింపులో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి కూడా అధికారులు కృషి చేస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. సంప్రదాయ గృహ స్థలాల కేటాయింపుకు బదులుగా అవసరమైన అర్హులైన లబ్ధిదారులకు టిడ్కో (ుఎఆఊ) గృహాలను కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టాయిలెట్ల మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. 10 నుంచి 15 రోజుల్లో సంబంధిత పనులు పూర్తికానున్నాయన్నారు. హాస్టళ్లలో ఆర్ఓ ప్లాంట్లు, మెష్‌లు ఏర్పాటు చేయడంతో పాటు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కూడా విస్తృతంగా చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి నెల చివరి రోజున సివిల్ రైట్స్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. అదే విధంగా సంబంధిత కార్యక్రమానికి డి వి ఎం సి సభ్యులను ఆహ్వానించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వహించిన సివిల్ రైట్స్ డే కార్యక్రమం యొక్క ఫోటోలను తనకు పంపాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ నిర్వహణ కు సంబంధించి వచ్చే సోమవారం నుండి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి రాధిక గత సమావేశంలో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో డి వి ఎం సి సభ్యులు ప్రస్తావించిన అంశాల పై అధికారులు తీసుకున్న చర్యల గురించి వివరించారు..×పారిశుధ్య కార్మికులకు గ్లోవ్స్, ఇతర పరికరాలను అందించండిజిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం అనంతరం సఫాయి కర్మచారుల సమావేశం నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు గ్లోవ్స్, ఇతర పరికరాలను అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పిడి చిరంజీవి, డి ఆర్ డి ఏ పిడి రమణ రెడ్డి, కర్నూలు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మనోహర్, డ్వామా ఏపిడి మాధవి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తులసి దేవి, డివిఎమ్ సి సభ్యులు మాలతి, సురేంద్ర, మద్దిలేటి, వెంకట నాగరాజు, రవి కుమార్, మధు నాయక్, రాజేంద్ర ప్రసాద్, సురేష్ గౌడ్, మద్దిలేటి, స్కావెంజర్ కమిటీ సభ్యులు ధర్మరాజు, రాజేంద్రప్రసాద్, భాను తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణే లక్ష్యం

**ఆదివారం ఐపీఎల్ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ ల నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలాపాలపై గట్టి నిఘా ఉంచాలి**

**గంజాయి అమ్మే వారిని, సేవించే వారిని గుర్తించాలి**

**విస్తృతంగా డ్రగ్ డిటెక్షన్ కిట్స్ తో తనిఖీలు నిర్వహించాలి.**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్**





కర్నూలు, మే 30 (శ్రీచక్ర): నేర నియంత్రణే లక్ష్యంగా గట్టిగా పని చేయాలని , ఆదివారం ఐపియల్ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ ల నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలపాలపై గట్టి నిఘా ఉంచాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సంధర్బంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులతో మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు గంజాయి అమ్మే వారిని, సేవించే వారిని గుర్తించేందుకు జిల్లాలో విస్తృతంగా డ్రగ్ డిటెక్షన్ కిట్స్ తో తనిఖీలు నిర్వహించాలన్నారు. ఏపీ డిజిపి ఆదేశాల మేరకు జూన్ 1 నుండి 30 వరకు ఆపరేషన్ దండాయన కార్యక్రమం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లైంగిక నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. లైంగిక నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఒకటి కంటే ఎక్కువ కేసుల్లో నిందితులుగా ఉన్న సెక్సువల్ అఫెండర్ల పై షీట్లు ఓపెన్ చేయాలన్నారు. వారికి జియో ట్యాగింగ్ చేయాలన్నారు. గత ఏడాది కాలంలో శిక్ష పడిన నేరస్తుల వివరాలు సేకరించి వారిపై నిఘా కొనసాగించాలన్నారు. రౌడీషీటర్స్ కు మానిటరింగ్ చేయాలన్నారు. మిస్సింగ్ కేసులు, దొంగలించబడిన వాహనాలను గుర్తించేందుకు ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 అప్లికేషన్ ద్వారా వస్తున్న అలర్ట్‌లను ప్రతిరోజూ సమీక్షించాలన్నారు. సీసీటీవీ ఏపీ 360 అప్లికేషన్ ను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు వచ్చిన కాల్స్ పై వెంటనే స్పందించాలన్నారు. 10 లక్షల పైగా జరిగిన సైబర్ మోసాల పై ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేసి, వెంటనే దర్యాప్తులు చేపట్టాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి నుండి జరిమానాలు కోర్టుకు మాత్రమే చెల్లించేవిధంగా చూడాలన్నారు. ఈ విషయం లో ఎవరైనా అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శించే వారి పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఒక సంవత్సరం క్రితం బదిలీ అయిన పోలీసు సిబ్బందిని పాత పోలీసు స్టేషన్ లలో కొనసాగించకుండా వారికి కేటాయించిన పోలీసుస్టేషన్లలోనే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య , ఉపేంద్రబాబు, భార్గవి , సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.


# ప్రజలను చైతన్యపరిచేందుకే 'ఆపరేషన్ క్లీన్ స్వీప్

**రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ సీడీఎంఏ పి. సంపత్ కుమార్**

**పారిశుద్ధ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

**అపరిశుభ్రత సృష్టించే వారిపై జరిమానాలు, కేసులు**





కర్నూలు, మే 30 (శ్రీచక్ర): రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం తీసుకురావడానికే ప్రభుత్వం 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) పి. సంపత్ కుమార్, ఐఏఎస్ తెలిపారు. శనివారం 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఏ.క్యాంపు అశ్విని ఆసుపత్రి సమీపంలోని డ్రైనేజీ కాలువ, గణేష్‌నగర్ ? శ్రీరామ్‌నగర్ ప్రాంతాల్లోని సుద్దవాగులో పూడికతీత, పారిశుధ్య పనులను సీడీఎంఏ, జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ. సిరి, పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితారెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ? స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నాలుగు వారాల పాటు నగరాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరాలు, పట్టణాల్లో పరిశుభ్రతలో గణనీయమైన మార్పు రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రజల సహకారం ఉంటే నగరాలు ఎంత పరిశుభ్రంగా మారగలవో ప్రత్యక్షంగా చూపించడమే 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' లక్ష్యమన్నారు. మొదటి వారంలో రహదారులు, కూడళ్లు, చెత్త పేరుకుపోయే ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టగా, రెండో వారంలో రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాల్లో డ్రైన్లు, కాలువలు, నాళాల పూడికతీత, శుభ్రత పనులు చేపడుతున్నట్లు వివరించారు. పరిశుభ్రతలో స్థానిక సంస్థల పాత్ర 80 శాతం ఉంటే, మిగిలిన 20 శాతం ప్రజల భాగస్వామ్యమే కీలకమన్నారు. కర్నూలులో కె.సి. కాలువను నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆధ్వర్యంలో ఎంతో అందంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో పరిశుభ్రత పట్ల మరింత అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం పారిశుద్ధ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని బయో–మైనింగ్, ఈ–ఆటోల పంపిణీ వంటి కార్యక్రమాలకు అయ్యే వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందన్నారు. పర్యావరణానికి హాని కలిగించే చర్యలపై కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు ఇటీవల సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు జిల్లా కలెక్టర్లకు విస్తృత అధికారాలు లభించాయని చెప్పారు. రహదారులపై చెత్త వేస్తున్న వారిపై భారీ జరిమానాలు విధించేలా త్వరలో మార్గదర్శకాలు జారీ చేస్తామని, అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో పాల్గొనేందుకు సీడీఎంఏ కర్నూలుకు రావడం సంతోషకరమన్నారు. మూడో వారంలో వాణిజ్య ప్రాంతాల శుభ్రతతో పాటు వ్యర్థాల వర్గీకరణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, నాలుగో వారంలో ప్రజా మరుగుదొడ్లు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. హంద్రీ నది శుభ్రత కార్యక్రమానికి మున్సిపల్ శాఖ సహకారం అందించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యం, చైతన్యం ఉంటేనే పరిశుభ్రమైన నగరాన్ని నిర్మించగలమన్నారు. నగరంలో ప్రతిరోజూ సుమారు 225 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందని, ప్రజలు ఇంటి వద్దే వ్యర్థాలను తడి ? పొడి చెత్తగా వేరు చేసి నగరపాలక సంస్థకు అందిస్తే ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ ద్వారా సమర్థవంతంగా నిర్వహించవచ్చన్నారు. నగరంలో ఇప్పటికే లక్షల టన్నుల చెత్తను బయో–మైనింగ్ ద్వారా గణనీయంగా తగ్గించగలిగామని తెలిపారు. నగర స్వచ్ఛత కోసం నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తోందని, రహదారులు, డ్రైన్లు, వాణిజ్య ప్రాంతాలు, ప్రజా మరుగుదొడ్లు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా శుభ్రత పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు చెత్తను రహదారులపై, కాలువల్లో వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఇంటి వద్దే వ్యర్థాలను వర్గీకరించి అందించాలని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, సూపరింటెండెంట్ రామకృష్ణ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, బోనాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చరీలో జాతీయ, అంతర్జాతీయ పతక విజేతలకు ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందనలు



కర్నూలు స్పోర్ట్స్, మే 30 (శ్రీ చక్ర ) : ఆర్చరీ క్రీడల్లో విశేష ప్రతిభ కనబర్చి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పలు పతకాలు సాధించి కర్నూలు జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన విద్యార్థినులను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం అభినందించారు. కర్నూలు పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయానికి చెందిన విద్యార్థినులు మాధురి 9వ తరగతి, మధూర 5వ తరగతిలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిన్న వయసులోనే జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. మాధురి జిల్లా స్థాయిలో రెండు స్వర్ణ పతకాలు, ఒక రజత పతకం, ప్రాంతీయ స్థాయిలో ఒక కాంస్య, ఒక రజత పతకం, జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం, దక్షిణాసియా స్థాయిలో ఒక స్వర్ణ, ఒక రజత పతకం, అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించి ప్రతిభ చాటింది. మధూర దక్షిణాసియా మరియు అంతర్జాతీయ స్థాయిల్లో రజత పతకాలు సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. విద్యార్థినులకు శిక్షణ అందించిన కేవీఎస్ పాఠశాల క్రీడా శిక్షకులు ఎన్. వజ్ర రాజు సేవలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే విద్యార్థినుల విజయాల్లో కీలక పాత్ర పోషించిన వారి తల్లిదండ్రులను కూడా అభినందించారు. విద్యార్థినుల తల్లి బి. మాధవి కర్నూలు టౌన్ డీఎస్పీ కార్యాలయంలో మహిళా పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారని, విధులతో పాటు పిల్లల ప్రతిభను ప్రోత్సహించడం ప్రశంసనీయమని ఎస్పీ అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మరింత మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్ పాల్గొన్నారు.

## 2016-దివ్యాంగుల హక్కుల చట్టం అమలుకై, సామాజిక సంక్షేమాభివృద్ధి నిరంతరం సమీక్షపై కృషి,

### రాష్ట్ర దివ్యాంగుల కార్పోరేషన్ ఛైర్మన్ జి. నారాయణ స్వామి వెల్లడి,





ఎమ్మిగనూరు, మే, 30 (శ్రీ చక్ర) :-శనివారం రాష్ట్ర దివ్యాంగుల సాధికారత ఫోరం (డిఈఎఫ్) అధ్యక్షులుబి.సి. నాగరాజుకార్యాలయంలో పత్రికా ముఖంగా మాట్లాడుతూ నంద్యాల జిల్లా టిడిపి మహానాడు అబ్జర్వర్ గా నంద్యాల కు విచ్చేసిన రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ / కార్పోరేషన్ చైర్మన్ గడుపూటి నారాయణ స్వామిని రాష్ట్ర (డిఈఎఫ్)అధ్యక్షులు బి.సి. నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం.శివశంకర్ ల అధ్యక్షతన వివిధ ప్రాంతాలకు చెందిన డిఈఎఫ్ కార్యవర్గ సభ్యులు తదితరులు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కలిసి వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మరియు దివ్యాంగులకు సంబంధించిన పలు సమస్యలు, ఇబ్బందులు పడుతున్న సాధక బాధలను అలాగే దివ్యాంగుల సామాజిక సంక్షేమాభివృద్ధి సాధికారతలో భాగంగా హక్కులు, రాయితీ, రిజర్వేషన్లు అమలు బడ్జెట్ కేటాయింపు మొదలైన ఎన్నో విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వీటన్నింటినీ తప్పకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, దివ్యాంగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ జిల్లా విభాగం నాయకులు ఎర్రిస్వామి, చెన్నయ్య, రంగన్న తదితరులు పాల్గొన్నారు

## త్యాగమంటే తన్నుతాను సమర్పించుకోవడం :డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

### భక్తిశ్రద్ధలతో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





సి. బెళగల్, మే 30 (శ్రీచక్ర): శిబి చక్రవర్తి ఒక పావురాన్ని కాపాడటానికి తన శరీర మాంసాన్నే తూకంలో పెట్టినట్లే, నిజమైన త్యాగి తనకంటే ధర్మాన్ని, ప్రజాహితాన్ని, భూతదయను, ప్రేమను గొప్పగా భావిస్తాడని పరుల రక్షణ కోసం తన స్వార్థాన్ని, తన సుఖాన్ని, అవసరమైతే తన శరీరాన్నికూడా అర్పించగల మహోన్నతమైన భావమే నిజమైన త్యాగమని, శిబి చక్రవర్తి, రంతిదేవుడు, బలిచక్రవర్తి మొదలైనవారు నిజమైన త్యాగధనులని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సి.బెళగల్ మండలం, పోలకల్ గ్రామంలోని శ్రీకృష్ణ మందిరం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరయ్యస్వామి సర్వజ్యోతి పీఠం పీఠాధిపతి వి. రాజారత్నం, శ్రీకృష్ణ మందిరం అర్చకులు ఆవుల తిక్కన్న, జి. సోమప్ప, వై. వేంకటేశ్వర్లు, వై. శోభన్ బాబు, వై. శేఖర్, ఎ. దస్తగిరి, వై. గోపాల్, తపాల వెంకటేశ్, జె. సుంకన్న, డి. పరశురాముడు, డి. మల్లేశ్, బి. శ్రీనివాసులు, భజన మాష్టరు అల్లీసాబ్, ఎ. చిన్నబసన్న, ఎ. పెద్దబసన్నతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అందించారు.

## ఘనంగా 'బడి పిలుస్తోంది' కార్యక్రమం



సత్యవేడు, మే 30(శ్రీచక్ర): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంపొందించేందుకు నిర్వహిస్తున్న 'బడి పిలుస్తోంది' కార్యక్రమం శనివారం సత్యవేడు మండలంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, మౌలిక వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థి దశలో కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు.అనంతరం 500కు పైగా మార్కులు సాధించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎమ్మెల్యే, జిల్లా విద్యాశాఖ అధికారులతో కలిసి సన్మానించారు. అనంతరం 'బడి పిలుస్తోంది' అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుంచి గాంధీ విగ్రహం వరకు సాగిన ర్యాలీలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో ఎంఈఓ, ఎంపీడీఓ, తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు, ఎన్డీయే కూటమి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## ఏపీలో దళితులకేనా 145 సెక్షన్ వర్తిస్తుంది? : బీఎస్పీ నేత జై భీమ్



ధనకేవీబీపురం, మే 30(శ్రీచక్ర): కూటమి ప్రభుత్వం దళితుల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని బీఎస్పీ సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జి జై భీమ్ ధన డిమాండ్ చేశారు. కేవీబీపురం మండలం దిగువపుత్తూరు గ్రామంలోని సర్వే నంబర్ 61/2పీ పరిధిలో ఉన్న 18 ఎకరాల గ్రామకంఠం భూములను అర్హులైన దళిత కుటుంబాలకు పంపిణీ చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళితుల సమస్యల విషయంలో మాత్రమే 145 సెక్షన్‌ను అమలు చేయడం సరైన విధానం కాదన్నారు. దళితులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు. గ్రామకంఠం భూములను భూమిలేని పేద దళిత కుటుంబాలకు కేటాయించి వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, బీఎస్పీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొని దళితుల హక్కుల పరిరక్షణకు తమ మద్దతు ప్రకటించారు...

## స్విమ్మింగ్ పూల్ తో ప్రశాంతమైన ఆరోగ్యం..,గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ వెల్లడి..,స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు కమతం పోలయ్య ను కొనియాడిన ఎమ్మెల్యే పాశం..,

కోట : మే 30 (శ్రీ చక్ర): స్విమ్మింగ్ పూల్ తో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ప్రశాంతంగా ఉంటుందని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా కోట మండలంలోని శేషాద్రి గ్రీన్ సిటీ నందు చిట్టమూరు మండలం కోగిలి మాజీ సర్పంచ్ కమతం. పోలయ్య ఏర్పాటు చేసిన జేడిబికే కీర్తన ఎంజల్స్ స్విమ్మింగ్ పూల్ ను గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది.ఈ ప్రదేశంలో స్విమ్మింగ్ పూల్ ప్రారంభించడం సంతోషదాయకంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఉండే ప్రతి ఒక్కరూ స్విమ్మింగ్ పూల్ ను ఉపయోగించడం ద్వారా ఆరోగ్యానికి మంచిదని తెలియజేశారు.ఇలాంటి స్విమ్మింగ్ ద్వారా శరీరంలోని అన్ని అవయవాలు యాక్టివేట్ అవ్వడమే కాకుండా తద్వారా ఆరోగ్యవంతంగా ఉండే అవకాశాలు ఉంటాయని తెలియజేశారు.గూడూరు నియోజకవర్గంలోనే ఇది మూడవ స్విమ్మింగ్ పూల్ అని గుర్తు చేశారు.ఇక్కడ స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేయడంతో కమతం. పోలయ్యను శభాష్ అని కొనియాడారు.పిల్లల దగ్గర నుండి పెద్దవారు వరకు స్విమ్మింగ్ పూల్ లో ఈత కొట్టడం ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. అదేవిధంగా తమ శిష్యుడు కమతం.పోలయ్య చేస్తున్న వ్యాపారాలు అభివృద్ధి చెందాలని పోలయ్య ను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షులు పలనాటి భాస్కర్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ మాజీ మండల అ... సర్వోత్తమ రెడ్డి,కోకర్ల.మధు యాదవ్,బం... రఘురామయ్య,తిరుమల శెట్టి.కోటేశ్వరరావు మేకల.శ్రీని... సులు,వల్లెమల్లు. వెంకటకృష్ణారెడ్డి,పాద... .కోటారెడ్డి,యల్లసిరి.కృష్ణయ్య,వెంకట కృష్ణయ్య,తదిత... టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## నిరుపేదవాడికి సీఎం సహాయ నిధి ఒక వరం 15వ విడత సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన టీడీపీ ఇన్చార్జ్



మంత్రాలయం , మే 30,(శ్రీచక్ర) : పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరమని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ని తెదేపా కార్యాలయంలో 15వ విడత మంజూరైన 80 వ సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోసిగి మండలానికి 29 మంది లబ్ధిదారులకు రూ. 10,92,581 రూపాయలు. కౌతాళం మండలానికి 18 మంది లబ్ధిదారులకు గాను రూ. 8,85,207 రూపాయలు. పెద్ద కడుబూరు మండలానికి 15 మంది లబ్ధిదారులకు గాను రూ. 5,62,950 రూపాయలు .మంత్రాలయం మండలానికి 18 మంది లబ్ధిదారులకు గాను రూ. 11,20,515 రూపాయలను లబ్ధి చేకూర్చడం జరిగింది. మొత్తం 80 మంది లబ్ధిదారులకు గాను రూ. 36,61,253 లక్షల రూపాయలు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది, సీఎం సహాయనిధి ద్వారా లబ్ధి పొందిన ప్రతి లబ్ధిదారుడు ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రబాబు నాయుడు కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని, సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ఆరోగ్య విషయంలో కూడా ప్రతి పేదవాడు గురించి ఆలోచిస్తున్న వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా గోపూజ మహోత్సవం



శ్రీకాళహస్తి, మే 30(శ్రీచక్ర):శ్రీకాళహస్తి మండలము లోని ఓబులయపల్లి గ్రామంలో పౌర్ణమి సందర్భంగా గోపూజ కార్యక్రమం నిర్వహించారు. పాండురంగ స్వామి అగ్నిగుండము సందర్భముగా చేపట్టిన గోపూజ మహోత్సవమును హిందూధర్మప్రచారమండలిసభ్యులు పోతుల రాజుకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవధూత ఎడిటర్ అక్కూర్తి ఆనందరెడ్డి నిర్వహణలో గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు గోపూజ యొక్క ప్రాముఖ్యతను, పవిత్రతను వివరించారు. అనంతరం రాజుకుమార్, ఆనందరెడ్డి పంచముఖ రుద్రాక్షలను భక్తులకు, పిల్లలకు, పెద్దలకు పంపిణీ చేశారు. తదుపరి భజన కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా డీవీఎంసీ మెంబెర్ అరవ పార్వతయ్యకు జన్మదిన వేడుకలు



గూడూరు, మే 30(శ్రీచక్ర):దళిత బహుజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, చెల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు, ఓజిలి మండలాల్లో వేలాది ఎకరాల భూములను దళిత బహుజనులకు అందించడంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ సామాజిక నాయకుడు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కమిటీ సభ్యులు డాక్టర్ అరవ పార్వతయ్య జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోట, వాకాడు, చిట్టమూరు, చెల్లకూరు, బాలాయపల్లి, గూడూరు రూరల్, గూడూరు టౌన్ ప్రాంతాల నుంచి వచ్చిన దళిత బహుజన నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యేసుపాక పెంచలయ్య, డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మానికల వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా అట్రాసిటీ కమిటీ సభ్యులు దాసరి వెంకటేశ్వర్లు, బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మిాజూరు మాధవ్, పాలమల్లి, మిాజూరు రమేష్, గాయం ప్రసాద్, బహుజన యూత్ ఫోర్స్ లీగల్ అడ్వైజర్ దాసరి అశోక్ కాంబ్లే, కర్లపూడి వెంకట రమణయ్య, దార్ల ఏడుకొండలు, శ్రీరామ్ శంకర్, వెంకటేశ్వర్లు, దాసరి కృష్ణ, ఇంగిలాల మదన్ మిశ్రా, సాతులూరి బాబయ్య తదితరులు పాల్గొన్నారు. డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.వక్తలు మాట్లాడుతూ డాక్టర్ అరవ పార్వతయ్య దళిత బహుజనుల హక్కుల పరిరక్షణ, భూ హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

# ఈ వేసవిలో కివీ పండు చేసే ఆరోగ్య అద్భుతాలు తెలిస్తే మీరు వదిలిపెట్టరు



ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే ఆరోగ్యంగా ఉండాలి అనుకునే వారు ఏం తినాలి? ఏం తినకూడదు? అనే విషయాన్ని కచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యంగా ఉండాలి అనుకునే వారు ముఖ్యంగా పండ్లను ఆహారంలో భాగంగా చేసుకోవాలి. అందులోనూ సీజనల్ ఫ్రూట్స్ ను తినడం పొరపాటున కూడా మరిచిపోవద్దు. కివి పండ్లలో ఫుల్ పోషకాలు ప్రస్తుతం వేసవి కాలంలో ఉన్నాం. ఈ సీజన్లో దొరికే పండ్లను తింటే ఎంతో మంచిది. ఇక ఈ సీజన్లో మనం కివి పండును ఎక్కువగా తింటే మంచిదని చెప్పవచ్చు. కివి పండులో విటమిన్లు, విటమిన్ సి, విటమిన్ ఈ, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాలతో మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఈ కివి పండును వేసవిలో తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కివి పండ్లతో చర్మ ఆరోగ్యం కివి పండ్లను ప్రతిరోజు తినడం వల్ల చర్మ సమస్యలు దూరమవుతాయి. ముఖ్యంగా వేసవికాలంలో కివి పండు చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. కివి పండ్లు విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని గణనీయంగా పెంచుతాయి. వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణ ప్రక్రియకు ఎంతగానో దోహదం చేస్తాయి. కివి పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకలు బలోపేతం అవుతాయి. కివి పండుతో గుండె ఆరోగ్యం కివి పండ్లు కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. కివి పండులో ఉండే పోషకాలు విటమిన్ సి, పాలిఫెనాల్స్, పొటాషియం వంటివి గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. కివి పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ సౌందర్యాన్ని మెరుగుపరుస్తాయి. వీటిలో ఉండే విటమిన్ సి కారణంగా మన కంటి చూపు మెరుగు పడుతుంది. 5 కివి పండ్లతో శరీరంలో మంచి బ్యాక్టీరియా చైనా, తైవాన్ ప్రధాన భూభాగానికి చెందినది అయిన కివి పండు న్యూజిలాండ్, కాలిఫోర్నియా వంటి దేశాలలో వాణిజ్యపరంగా బాగా పండిస్తారు. ప్రస్తుతం మనదేశంలో కూడా ఇది అన్ని ప్రాంతాలలోనూ అందుబాటులో ఉంది. కివి పండును చైనీస్ గూస్ బెర్రీ అని పిలుస్తారు. కివి పండ్లను తింటే మన శరీరంలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. బీపీని, డయాబెటిస్ ను కంట్రోల్ చేసే కివీ పండు గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుంచి కివీ ఉపశమనం కలిగిస్తుంది. బీపీని, డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. ఆస్తమా లక్షణాలను తగ్గిస్తుంది. క్యాన్సర్ నివారణకు ఎంతగానో దోహదం చేస్తుంది. మన బరువు తగ్గడానికి కూడా కివి పండు అద్భుతంగా పనిచేస్తుంది.

# నాటు సారా తాగడం ఏం జరుగుతుందో తెలుసా..?

"నాటు సారా" అంటే దేశీయంగా తయారుచేసే ఒక రకమైన మద్యము. దీనిని బెల్లం లేదా ఇతర పులియబెట్టిన పదార్థాల నుండి తయారుచేస్తారు. ఇది చట్టవిరుద్ధంగా తయారుచేయబడుతుంది. ఇది తరచుగా ప్రమాదకరమైన పదార్థాలను కలిగి ఉంటుంది, ఇది వినియోగదారులకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది.దీని తయారీ, అమ్మకం,వినియోగం అనేక ప్రాంతాలలో నిషేధించబడింది. తయారీ విధానం: నాటు సారాను సాధారణంగా పులియబెట్టిన బెల్లం, ఇతర పదార్థాలతో తయారు చేస్తారు. ఈ ప్రక్రియలో సరైన పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రమాదకరమైన రసాయనాలు, బ్యాక్టీరియా ఏర్పడే అవకాశం ఉంది.ప్రమాదాలు: నాటు సారాలో మిథనాల్ వంటి విషపూరిత పదార్థాలు ఉండవచ్చు. దీని వల్ల కళ్ళు పోవడం, కాలేయం దెబ్బతినడం, గుండె సంబంధిత సమస్యలు, చివరికి మరణం కూడా సంభవించవచ్చు. చట్టపరమైన సమస్యలు: నాటు సారా తయారు చేయడం, విక్రయించడం, తాగడం చట్టవిరుద్ధం. దీనిని తయారుచేసేవారు, విక్రయించేవారు, తాగేవారు చట్టపరమైన చర్యలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఆరోగ్య సమస్యలు: నాటు సారా తాగడం వల్ల తక్షణ ఆరోగ్య సమస్యలతో పాటు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇది కాలేయానికి, మూత్రపిండాలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. నాటు సారాకు బదులుగా చట్టబద్ధంగా విక్రయించే మద్యం తాగడం సురక్షితం.కాలేయ వ్యాధులు: నాటు సారాలో ఉండే అధిక ఆల్కహాల్ శాతం కాలేయాన్ని దెబ్బతీస్తుంది. దీని వల్ల కాలేయ సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయి. 5 5 గుండె సంబంధిత సమస్యలు: నాటు సారా తాగడం వల్ల రక్తపోటు పెరిగి గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. కడుపు సంబంధిత సమస్యలు: నాటు సారా కడుపులో మంటను కలిగిస్తుంది. దీని వల్ల అల్సర్, గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి. నాటు సారా తాగడం వల్ల మెదడు పనితీరు మందగిస్తుంది. జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, మానసిక సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కంటి చూపు మందగించడం: నాటు సారాలో మిథనాల్ అనే విషపూరితమైన రసాయనం ఉండటం వల్ల కంటి చూపు మందగించే ప్రమాదం ఉంది. ఒక్కోసారి పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. కిడ్నీ సమస్యలు: నాటు సారా కిడ్నీల పనితీరును దెబ్బతీస్తుంది. దీని వల్ల కిడ్నీ ఫెయిల్యూర్ వచ్చే ప్రమాదం ఉంది. న్యూరోలాజికల్ సమస్యలు: నాటు సారా తాగడం వల్ల నరాల బలహీనత, పక్షవాతం వంటి న్యూరోలాజికల్ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మరణం: నాటు సారాలో మిథనాల్ అనే విషపూరితమైన రసాయనం ఉండటం వల్ల ఒక్కోసారి మరణం కూడా సంభవించవచ్చు.నాటు సారా తాగడం వల్ల కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజం కూడా ప్రమాదంలో పడుతుంది. కాబట్టి, నాటు సారా తాగడం మానుకోవడం చాలా ముఖ్యం.



# చిరుధాన్యాలు కాదు ఆరోగ్యాన్నిచ్చే సిరిధాన్యాలు.. వదిలిపెట్టకండి


మన ఆరోగ్యం ఎవరి చేతులలోనూ ఉండదు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలోనే ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంత సంపద ఉన్న ఆరోగ్యంగా లేకుంటే ఏం చేసినా, ఎంత సంపాదించినా వేస్ట్. ఆరోగ్యం లేకుంటే జీవితమే వృధా అవుతుంది. చిరు ధాన్యాలపై ప్రజలలో పెరిగిన అవగాహన మరి మనకు ఆహారం అనగానే పండ్లు ,కూరగాయలు,ఆకు కూరలే గుర్తొస్తాయి. కానీ ఈ మధ్య కాలంలో ఎక్కువగా ప్రాచుర్యం పొందుతున్న ఆహారం చిరు ధాన్యాలు. ఇటీవల కాలంలో జనాలకు వీటిపైన చాలా అవగాహన పెరిగింది. చాలా చోట్ల చిరుదాన్యాలతో తయారు చేసిన ఆహార ఉత్పత్తులు లభిస్తున్నాయి. చిరు ధాన్యాల టిఫిన్ సెంటర్లు వెలుస్తున్నాయి. ఇక చిరు ధాన్యాలతో పిండి వంటలు కూడా తయారు చేస్తున్నారు. చిరు ధాన్యాలలో వేటికవే స్పెషల్ ఇక ఎలాంటి చిరు ధాన్యాలతో మనం ఆరోగ్యంగా ఉంటామో తెలుసుకుందాం. చిరు ధాన్యాలలో కొర్రలు, రాగులు, సజ్జలు, జొన్నలు, అండ్రు కొర్రలు ఇలా చాలానే ఉన్నాయి. ఈ చిరు దాన్యాలన్నీ వేటికవే స్పెషల్. చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని భావించే వారు వీటిని ఒక టైం టేబుల్ ప్రకారం ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. చిరుధాన్యాలతో ఆరోగ్యం చిరు ధాన్యాలలో మన శరీరానికి కావలసిన బోలెడు విటమిన్లు, పోషకాలు ఉంటాయి. చిరు ధాన్యాలు ముఖ్యంగా మన శరీరానికి కావాల్సిన పోషకాలను ఇవ్వటంతో పాటు మన శరీర బరువును తగ్గించటానికి చాలా బాగా ఉపయోగపడతాయి. అలాంటి ఆరోగ్యానిచ్చే వాటిలో రాగులు ఒకటి . ఇవి ఎముకలను బలంగా మారుస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, అనీమియాను నివారిస్తాయి. రాగులు ఆహారంలో



చేర్చుకుంటే ఆరోగ్యం రాగులను నానబెట్టి మొలకలు వచ్చాకా తినవచ్చు ఇలా తినడం వలన శరీరానికి మెరుగైన పోషకాలు అందుతాయి. ఆహారంలో రాగులను వివిధ రూపాల్లో చేర్చుకోవచ్చు . రాగులను పిండిగా చేసుకుని రాగి జావ చేసుకోవచ్చు రాగిజావ మంచి పౌష్టికాహారం. రాగి పిండితో దోశ,ఇడ్లీలు కూడా చేసుకోవచ్చు. రాగి సంకటి చేసుకుని తిన్నా మంచిదే. గుండె సమస్యరాకుండా చేసే జొన్నలు ఇక చిరుదాన్యాలలో మరొక ముఖ్యమైన సిరి ధాన్యం జొన్నలు, ఈ చిరు ధాన్యాలు తినడం వలన హార్ట్ ను హెల్దీగా ఉంచుతాయి. మన శరీరంలో గుండె ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఈ మధ్యకాలంలో చాలా మందిని హార్ట్ సమస్య వెంటాడుతుంది. ఇక హార్ట్ సమస్యను అరికట్టడానికి తృణ ధాన్యాలలో మేలైనవి జొన్నలు. శరీరంలో ఇమ్యూనిటీ నీ పెంచుతుంది. శరీరంలో అనేక మంచి మార్పులను తెస్తుంది. బరువు తగ్గించటంలో జొన్నల పాత్ర జొన్నలు అధిక బరువును నియంత్రిస్తాయి. బరువు తగ్గించటంలో జొన్నల పాత్ర చాలా కీలకం. చెడు కొలెస్ట్రాల్ ను కరిగిస్తుంది. షుగర్ లెవల్ ను పెరగకుండా అరికడుతుంది. జొన్నలని నానబెట్టి మొలకలుగా తినవచ్చు,లేదా జొన్నలను పిండిగా చేసి జొన్నరొట్టెల రూపంలో ఆహారంగా తినవచ్చు. జొన్న ఇడ్లీ, జొన్న దోశ వంటివి కూడా చేసుకుని తినవచ్చు. ఈ జొన్నలలో మాంసకృతులు అధికంగా ఉంటాయి. రక్తం పెరగటానికి తోడ్పడే ఇనుము ,క్యాల్షియం బి విటమిన్లు ఉంటాయి. ఆరోగ్యానికి మేలు చేసే చిరు ధాన్యాలలో సజ్జలు స్పెషల్ ఫైబర్, మెగ్నీషియం పొటాషియం, జింక్ వంటి పోషకాలు సజ్జలలో పుష్కలంగా ఉంటాయి. అన్ని చిరు ధాన్యాలలో కెల్ల అధిక పోషకాలు సజ్జలలో ఉంటాయి..వీటిని ఆహారంలో చేర్చుకోవడం వలన జీర్ణశక్తి మెరుగుపడుతుంది. సజ్జలను ఆహారంలో చేర్చుకుంటే మల బద్ధకం సమస్య ఉన్నవారికి ఉపశమనం కలుగుతుంది. అలాగే గుండె సంబంధిత వ్యాధులను అరికడుతుంది గుండె జబ్బుల ప్రమాదం రాకుండా సజ్జలు కాపాడుతాయి. డయాబెటిస్ ఉన్న వారికి సజ్జలు సూపర్ ఫుడ్ రక్త ప్రసరణలో గ్లూకోజ్ ను నిదానంగా విడుదల అయ్యేలా చేస్తాయి సజ్జలు. రక్తపు చక్కర స్థాయిలను ఆకస్మికంగా పెరగకుండా సజ్జలు అరికడతాయి. ఇవి మధుమేహం వున్న వారికి లేదా మధుమేహం బారిన పడే అవకాశాలు ఉన్న వ్యక్తులకు మంచి ఆహారం. సజ్జలు మధుమేహం బారిన పడకుండా కాపాడతాయి. సజ్జలను అన్నంగా, సజ్జల జావగా, ఇడ్లీ, దోశ వంటివి చేసుకుని కూడా తీసుకోవచ్చు. ముఖ్యమైన సిరి ధాన్యం కొర్రలు ఇక చిరుధాన్యాలలో మరో ముఖ్యమైన ఆహారంగా కొర్రలు చెప్పవచ్చు. కొర్రలలో ప్రోటీన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మరియు ఖనిజాలు సమపాళ్ళలో ఉండి ఆహారంలో భాగంగా తీసుకున్న వారికి మేలు చేస్తాయి. కొర్రలతో తినేవారికి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మధుమేహం,ఊబకాయం లాంటివి అస్సలు దరిచేరవు. ఊబకాయం, డయాబెటిస్ కు కొర్రలతో చెక్ బరువుని తగ్గించడంలో సహాయపడుతుంది. కోలన్ క్యాన్సర్ తో పాటు చాలా రకాల క్యాన్సర్ లను రాకుండా అరికడుతుంది .రక్తంలో చక్కెర స్థాయిలను అరికడుతుంది .ఈ కొర్రలను ఏ వయస్సు వారు అయినా తినవచ్చు. కొర్రలు రక్త హీనతను తగ్గిస్తాయి. జీర్ణ సమస్యలను తగ్గించటానికి దోహదం చేస్తాయి. అండ్రు కొర్రలతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు మనం చెప్పుకోవలసిన మరొక ముఖ్యమైన సిరి ధాన్యం అండ్రు కొర్రలు. ఈ అండ్రు కొర్రలను బ్రౌన్ టాప్ మిల్లెట్ అని చెబుతారు. అండ్రు కొర్రలను ఆహారంలో భాగంగా చేసుకుంటే కఫ సంబంధమైన సమస్యలు తగ్గుతాయి. ఇది జీర్ణవ్యవస్థకు ఎంతగానో దోహదం చేస్తుంది. పైల్స్, ఫిస్టులా, హెమరాయిడ్స్, అల్సర్స్ తో పాటు కొన్ని రకాల క్యాన్సర్లను తగ్గించడానికి ఉపయోగపడుతుంది.కీళ్ళ నొప్పులకు చెక్ పెట్టే అండ్రు కొర్రలు అండ్రు కొర్రలు కీళ్లనొప్పులను తగ్గిస్తాయి. మతిమరుపు రాకుండా సహాయం చేస్తాయి. ఎముకలకు బలాన్ని ఇస్తాయి. మధుమేహ వ్యాధిని నియంత్రించడంలో ఇవి కీలకంగా పనిచేస్తాయి.రక్త హీనతను తగ్గించటంలో కీలక భూమిక పోషిస్తాయి. అలాగే జ్వరం, జలుబు వంటి ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి.

# మైగ్రేన్ తలనొప్పి వేధిస్తుందా? అయితే ఈ జాగ్రత్తలు తీసుకోండి

మైగ్రేన్ ఇది ఒక విపరీతమైన తలనొప్పి. మైగ్రేన్ తో బాధ పడేవారు మరే ఇతర పనులపైనా ఫోకస్ పెట్టి పని చెయ్యలేరు. అసలు మైగ్రేన్ తలనొప్పి ఎందుకు వస్తుంది? మైగ్రేన్ తలనొప్పి సాధారణంగా ఒకవైపున గుచ్చుకున్నట్టు, కొట్టుకున్నట్టు ఒక రకమైన బాధను కలిగిస్తూ వచ్చే తలనొప్పి. ఏదైనా కాంతిని చూసినా, శబ్దాన్ని విన్నా భరించలేని సున్నితత్వం తో కూడిన తలనొప్పి. వికారం, వాంతులు వంటి లక్షణాలతో కూడినటువంటి తలనొప్పి. మైగ్రేన్ తలనొప్పికి కారణాలు ఎన్నో మైగ్రేన్ తలనొప్పి తో బాధపడే వారికి కళ్ళ చుట్టూ నొప్పి, దృష్టిలో మార్పులు కూడా చోటు చేసుకుంటాయి. ఒత్తిడి వల్ల, నిద్రలేమి సమస్యల వల్ల, హార్మోన్లలో జరిగే మార్పుల వల్ల, జన్యుపరమైన అంశాల వల్ల కూడా మైగ్రేన్ వచ్చే అవకాశం ఉంది. మైగ్రేన్ రావడానికి ఇది అని పర్టిక్యులర్ గా కారణాన్ని చెప్పలేము. మైగ్రేన్ దీర్ఘకాలంగా ఉంటే, అది మానసిక ఒత్తిడిని పెంచి పనిసామర్థ్యాన్ని తగ్గిస్తుంది. మైగ్రేన్ నియంత్రించకపోతే నరాల సమస్యగా మారే అవకాశం



దీర్ఘకాలిక మైగ్రేన్ గల వ్యక్తులు తరచుగా మానసిక, శారీరక అనారోగ్యానికి గురవుతారు. మైగ్రేన్ నియంత్రించకపోతే, అది నరాల సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉంటుంది. ఈ తలనొప్పికి తగినంత నీరు తాగకపోవడం, అనారోగ్యకరమైన ఆహారం, మితిమీరిన కాఫీ లేదా ఆల్కహాల్ తీసుకోవడం వంటి అనేక కారణాలు కూడా ఉంటాయి. స్మోకింగ్, బహుళ రకాల రసాయనాలతో తయారైన ప్రాసెస్డ్ ఫుడ్ కూడా మైగ్రేన్ తలనొప్పికి కారణం అవుతుంది. ఆహారపు జాగ్రత్తలు మైగ్రేన్ ఉన్నవారు గ్లుటెన్, ప్రాసెస్డ్ ఫుడ్, ఆల్కహాల్, కాఫీ, చాక్లెట్, ఎక్కువ ఉప్పు, కారంగా ఉండే ఆహారం ఎక్కువ తినకూడదు. బదులుగా ఆకుకూరలు, పండ్లు,కూరగాయలు తీసుకోవాలి తగినంత నీరు, పొటాషియం అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం మంచిది. తరచుగా ఆహారాన్ని మానేయకుండా ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్ ,అలాగే రాత్రికి పళ్ళు తింటే మైగ్రేన్‌ను తగ్గించే అవకాశం ఉంది అయితే వెంటనే వీటిని తినండి! మైగ్రేన్ నివారణ మార్గాలు నియంత్రిత జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారం, సమయానికి నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించడం వంటి మార్పులు మైగ్రేన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ యోగాసనాలు, ధ్యానం చేయడం వల్ల మైగ్రేన్ తీవ్రత తగ్గే అవకాశం ఉంది. ఎక్కువ నీరు తాగడం,తొందరగా జీర్ణం అయ్యే తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిది , రాత్రి సమయంలో ఆలస్యం చేయకుండా తొందరగా భోజనం చేసే తగినంత విశ్రాంతి తీసుకోవడం కూడా మైగ్రేన్ ను తగ్గించడానికి దోహదం చేస్తుంది.

# స్పోర్ట్స్ న్యూస్

## వైభవ్ సూర్యవంశీ తదుపరి మ్యాచ్ ఎప్పుడంటే? పూర్తి వివరాలు ఇవే..



వైభవ్ సూర్యవంశీ.. ఐపీఎల్ 2026లో ఎక్కువగా వినిపించిన పేరు ఇదే. క్రికెట్ దిగ్గజాలు కోహ్లీ, ధోనీల పేర్లను సైతం మర్చిపోయేలా తన ఆటతో ఈ చిచ్చర పిడుగు ప్రేక్షకులను కట్టి పడేశాడు. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఈ15 ఏళ్ల యువ సంచలనం అనేక రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. క్వాలిఫైయర్-2లో రాజస్థాన్ రాయల్స్ పరాజయం పాలవ్వడంతో ఫైనల్ చేరాలనే అతని కల చెదిరింది. అయితే ఈ సీజన్ మొత్తంలో తన అద్భుతమైన ఆటతీరుతో కోట్ల మంది క్రికెట్ అభిమానులను సంపాదించుకున్న వైభవ్... తదుపరి మ్యాచ్ ఎప్పుడు ఆడుతాడనే ఆసక్తి అందరిలో నెలకొంది.వైభవ్ సూర్యవంశీ తన తదుపరి మ్యాచుల ప్రయాణాన్ని జూన్ నుంచే ప్రారంభించబోతున్నాడు. శ్రీలంకలో జరగనున్న ముక్కోణపు సిరీస్ కోసం ప్రకటించిన భారత్-ఎ జట్టులో వైభవ్‌కు చోటు దక్కిన సంగతి తెలిసిందే. వన్డే ఫార్మాట్‌లో జరగనున్న ఈ టోర్నీలో ఇండియా-ఎ జట్టుతో పాటు శ్రీలంక-ఎ, ఆఫ్ఘనిస్తాన్-ఎ జట్లు తలపడనున్నాయి. ఈ సిరీస్‌కు యంగ్ ప్లేయర్ తిలక్ వర్మ కెప్టెన్‌గా వ్యవహరించబోతున్నాడు. సిరీస్ షెడ్యూల్ ప్రకారం జూన్ 9న శ్రీలంక-ఎ జట్టుతో ఇండియా-ఎ తన మొదటి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ లో వైభవ్ ఆటను క్రికెట్ ప్రియులు మరోసారి చూడొచ్చు. ఆ తర్వాత జూన్ 11న ఆఫ్ఘనిస్తాన్-ఎ, జూన్ 15న మళ్లీ శ్రీలంక-ఎ, జూన్ 17న మరోసారి ఆఫ్ఘనిస్తాన్-ఎ జట్లతో తలపడనుంది. ఈ మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయి. జూన్ 21న ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మొత్తంగా ఐపీఎల్లో రాజస్థాన్ తరఫున చెలరేగినా ఈ 'బేబీ బాస్' త్వరలోనే ఇండియా-ఎ జెర్సీలో మరోసారి అదరగొట్టేందుకు సిద్ధమవుతున్నాడు.తిలక్ వర్మ (కెప్టెన్), ప్రియాన్ష్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, రియాన్ పరాగ్ (వైస్ కెప్టెన్), ఆయుశ్ బదోని, నిషాంత్ సింధు, సూర్యాంశ్ షెడ్గే, ప్రభుసిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), కుమార్ కుశాగ్ర, విప్రజ్ నిగమ్, యశ్ ఠాకూర్, యుధ్‌వీర్ సింగ్, అర్షద్ ఖాన్, అన్షుల్ కాంబోజ్, అనుకుల్ రాయ్

## వైభవ్ శరీరమే లక్ష్యంగా బౌలింగ్.. గుజరాత్ బౌలర్లపై ఇర్ఫాన్ పఠాన్ ఆగ్రహం..

ఐపీఎల్‌లో భాగంగా శుక్రవారం జరిగిన క్వాలిఫయర్-2లో వైభవ్ సూర్యవంశీ లక్ష్యంగా గుజరాత్ టైటాన్స్ అనుసరించిన బాడీ-లైన్ బౌలింగ్ వ్యూహంపై భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. 15 ఏళ్ల యువ ఆటగాడి శరీరాన్ని లక్ష్యంగా చేసుకుని బౌలింగ్ చేయడం తనకు నచ్చలేదని పఠాన్ వెల్లడించాడుశుక్రవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ బౌలర్లు షార్ట్‌పిచ్ బంతులతో వైభవ్‌ను ఒత్తిడిలోకి నెట్టేందుకు ప్రయత్నించారు.






అయినప్పటికీ వైభవ్ అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించి కేవలం 47 బంతుల్లో 96 పరుగులు చేసి రాజస్థాన్‌కు భారీ స్కోరు అందించాడు. పలుసార్లు బంతి తన శరీరాన్ని తాకినప్పటికీ వైభవ్ వెనక్కి తగ్గలేదు. ఈ మ్యాచ్ అనంతరం ఇర్ఫాన్ పఠాన్ గుజరాత్ బౌలర్ల వ్యూహాన్ని తప్పుపట్టాడు '15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని అడ్డుకునేందుకు బాడీలైన్ బౌలింగ్ చేయడం నాకు నచ్చలేదు. అతడు సీనియర్ ఆటగాళ్లతో అత్యున్నత స్థాయి క్రికెట్ ఆడుతున్నప్పుడు ఇలాంటి వ్యూహాలు సహజమే అని తెలుసు. కానీ ఒక తండ్రిగా నా మనసు మాత్రం దాన్ని అంగీకరించడం లేదు' అని పఠాన్ పేర్కొన్నాడు. కాగా, వైభవ్ సూర్యవంశీ ప్రదర్శనపై మాజీ క్రికెటర్లు, పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కేవలం 15 ఏళ్ల వయసులో ఇలాంటి పరిపక్వతతో ఆడటం చాలా ప్రత్యేకమని కొనియాడుతున్నారు.

## రూ1.10 కోట్ల పెట్టుబడికి రూ.34 కోట్లకు పైగా ఫలితం!

అత్యద్భుతమైన బ్యాటింగ్‌తో ఈ ఐపీఎల్ సీజన్లో అదరగొట్టిన వైభవ్ సూర్యవంశీ.. రాజస్థాన్ రాయల్స్‌కు భారీ విలువను చేకూర్చాడు. గతేడాది రూ. 1.1 కోట్లు చెల్లించి వైభవ్‌ను సొంతం చేసుకున్న ఆర్ఆర్.. ఈ సీజన్‌లో అతడి ఆట ద్వారా రూ. 34.97 కోట్లు పొందినట్టు విశ్లేషకులు అంచనా వేశారు. అంటే అతడికి చెల్లించిన మొత్తం పోనూ.. రూ. 33.87 కోట్లు అన్నమాట. బాల్-బై-బాల్ డేటా ఆధారంగా ప్రత్యేక ప్లేయర్ ఇంపాక్ట్ మోడల్ ప్రకారం ఈ గణాంకాలను రూపొందించినట్టు తెలుస్తోంది.వైభవ్ తన ఆటతీరుతో ప్రతి రూపాయికి రూ. 31.79 విలువను ఆర్ఆర్ జట్టుకు అందించినట్లు ఈ గణాంకాల ద్వారా స్పష్టమవుతోంది. అత్యధిక లాభం అందించిన ఆటగాళ్ల జాబితాలో వైభవ్ మూడో స్థానంలో నిలిచాడు. అతని కంటే ముందున్న శుభ్‌మన్ గిల్(రూ. 16.5 కోట్లు), రజత్ పాటీదార్(రూ. 11 కోట్లు)కు ఆయా ఫ్రాంచైజీలు భారీ ధరలు వెచ్చించినప్పటికీ.. వైభవ్ మాత్రం తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అందించాడు. ఇక జీటీ కెప్టెన్ శుభ్‌మన్ రూ. 35.14 కోట్లు తెచ్చిపెట్టగా, ఆర్సీబీ సారథి పాటీదార్ రూ. 35.06 కోట్లు సాధించేలా చేశాడు. మరోవైపు.. రిషబ్ పంత్(రూ. 27 కోట్లు), నికోలస్ పూరన్ (రూ. 21 కోట్లు), యుజ్వేంద్ర చాహల్ (రూ. 18 కోట్లు), జస్ప్రీత్ బుమ్రా (రూ. 18 కోట్లు) ఈ సీజన్‌లో తమ ఫ్రాంచైజీలకు నష్టాలను మిగిల్చారు.ఇక.. 16 మ్యాచ్‌ల్లో 776 పరుగులు చేసిన సూర్యవంశీ.. అందులో 521 పరుగులను పవర్‌ప్లే ఓవర్లలోనే సాధించడం విశేషం. ప్రత్యర్థి బౌలర్లపై ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించడం ఈ బుడ్డోడి ప్రత్యేకత. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 36 బంతుల్లో శతకం సాధించి ఐపీఎల్ చరిత్రలో మూడో వేగవంతమైన సెంచరీ నమోదు చేశాడు. అదే జట్టుపై ఎలిమినేటర్‌లో 29 బంతుల్లో 97 పరుగులతో చెలరేగి.. తమ జట్టు క్వాలిఫయర్‌కు అర్హత సాధించేలా చేశాడు. ఇక.. ఈ సీజన్‌లో వైభవ్ పుల్‌షాట్ ప్రత్యేకాకర్షణగా నిలిచిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఆ షాట్‌తో 20 సిక్సర్లు బాదిన ఈ చిచ్చర పిడుగు.. ఒక్కసారి మాత్రమే అలాంటి షాట్‌కు ఔటయ్యాడు. అతడు ఎదుర్కొన్న 44 మంది బౌలర్లలో 31 మందిని సిక్సర్లతో శిక్షించడం, వారిలో ఎనిమిది మంది బౌలింగ్‌లో ఎదుర్కొన్న తొలి బంతికే సిక్సర్ బాదడం అతడి దూకుడుకు నిదర్శనం.కాగా.. 13 ఏళ్ల వయసులో ఐపీఎల్‌లో అడుగుపెట్టిన ఈ యువ సంచలనం.. భవిష్యత్తులో జరిగే మెగా వేలంలో రూ. 15-18 కోట్లకు పైగా ధర పలికే అవకాశముందని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



## 53 కేజీల కేటగిరీలో.. వినేశ్ పోగట్ ఫస్ట్ విక్టరీ



న్యూఢిల్లీ : ఆసియా క్రీడల కోసం జరుగుతున్న సెలక్షన్ ట్రయల్స్ బౌట్‌లో రెజ్లర్ వినేశ్ పోగట్ విక్టరీ కొట్టింది. ఇవాళ జరిగిన ఓపెనింగ్ బౌట్‌లో ఆమె 7-1 స్కోరు తేడాతో రెజ్లర్ జ్యోతిపై విజయం సాధించింది. మ్యాచ్ ప్రారంభంలో జాగ్రత్తగా ఉన్న వినేశ్ ఆ తర్వాత బౌట్ సాగుతున్న కొద్దీ మెరుగైన గేమ్‌ను ప్రదర్శించింది. తొలుత పుష్ పాయింట్, ఆ తర్వాత డబుల్ లెగ్ అటాక్‌కు దిగింది. ప్రత్యర్థికి ఎటువంటి పాయింట్లు ఇవ్వకుండా జాగ్రత్తపడింది.ఇక సెకండ్ పీరియడ్‌లో వినేశ్ పోగట్ పూర్తిగా డామినేట్ చేసింది. రైట్ లెగ్ అటాక్‌ను వాడుకుని 3-0తో ఆధిపత్యం చాటింది. రెజ్లర్ జ్యోతి కూడా లెగ్ అటాక్‌కు దిగినా.. ఆ ఫైట్‌లో వినేశ్ విజేతగా నిలిచింది. కౌంటర్ అటాక్‌లో వరుసగా రెండు క్విక్ మూవ్స్‌తో 7-0 స్కోరు సాధించింది వినేశ్. జ్యోతి ఒక పుష్ ఔట్ పాయింట్ గెలుచుకున్నది.వినేశ్ తన తర్వాత బౌట్‌లో నిషాతో ఆడనున్నది. రెజ్లర్ వినేశ్‌కు తొలుత రెజ్లింగ్ సమాఖ్య సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనేందుకు అవకాశం ఇవ్వలేదు. దీంతో ఆమె సుప్రీంను ఆశ్రయించింది. అయితే 53 కేజీల కేటగిరీలో వినేశ్ ఆడేందుకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

## మళ్లీ హిట్ వికెట్‌గా సాయి సుదర్శన్ ఔట్.. ఐపీఎల్ చరిత్రలో అరుదైన అప్రతిష్ట, వీడియో వైరల్!

ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్‌లో సాయి సుదర్శన్‌ని దురదృష్టం వెంటాడుతోంది. ఇప్పటికే క్వాలిఫయర్-1లో హిట్ వికెట్‌గా ఔటైన గుజరాత్ టైటాన్స్ ఓపెనర్.. తాజాగా క్వాలిఫయర్-2లోనూ అదే తరహాలో పెవిలియన్ చేరాడు. వరుసగా రెండు ప్లేఆఫ్ మ్యాచ్‌ల్లో హిట్ వికెట్‌గా ఔటవడంతో సాయి సుదర్శన్ ఐపీఎల్ చరిత్రలో అరుదైన రికార్డును తన పేరిట నమోదు చేసుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ మరియు రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. రాజస్థాన్ బౌలర్ బ్రిజేష్ శర్మ వేసిన 13వ ఓవర్‌లో సాయి సుదర్శన్ దురదృష్టవశాత్తు హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు.ఆ ఓవర్‌లో ఐదో బంతిని బ్రిజేష్ శర్మ ఫుల్‌టాస్‌గా వేయగా, సాయి సుదర్శన్ ఆఫ్‌సైడ్ వైపు భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించాడు. బంతి బౌండరీ దిశగా వెళ్లినప్పటికీ,




షాట్ ఆడే క్రమంలో అతని చేతిలోని బ్యాట్ జారి నేరుగా వికెట్లపై పడింది. దీంతో బేల్స్ కిందపడటంతో అంపైర్లు అతడిని హిట్ వికెట్‌గా ప్రకటించారు. ఈ ఔట్‌పై కామెంటరీ బాక్స్‌లో ఉన్న మాజీ భారత కోచ్ రవిశాస్త్రి సరదాగా స్పందించారు. "ఫెవికాల్ ఎక్కడ? బంక జిగురు ఎక్కడ?'' అంటూ చమత్కరించడంతో ప్రేక్షకులు నవ్వుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముఖ్యంగా క్వాలిఫయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో కూడా సాయి సుదర్శన్ హిట్ వికెట్‌గా ఔటయ్యాడు. దీంతో వరుసగా రెండు ఐపీఎల్ మ్యాచ్‌ల్లో హిట్ వికెట్‌గా ఔటైన తొలి బ్యాటర్‌గా అతడు అప్రతిష్టను మూటగట్టుకున్నాడు.అయితే ఈ దురదృష్టకర ఔట్‌కు ముందు సాయి సుదర్శన్ మరో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ఓపెనింగ్ భాగస్వామిగా కెప్టెన్ శుభ్‌మన్ గిల్తో కలిసి తొలి వికెట్‌కు 167 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ మ్యాచ్‌లో సాయి హాఫ్ సెంచరీ పూర్తి చేయగా, గిల్ అద్భుత శతకంతో జట్టుకు బలమైన పునాది వేశాడు.మరోవైపు ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 214 పరుగుల భారీ స్కోరు చేసింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 96 పరుగులతో చెలరేగగా, రవీంద్ర జడేజా 45 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం గుజరాత్ టైటాన్స్ ఛేదనలో సాయి సుదర్శన్ హిట్ వికెట్ ఘటన మ్యాచ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుండగా, "అయ్యో సాయి.. మళ్లీ అదే దురదృష్టం", "ఇంత మంచి ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌కు ఇలా జరగడం బాధాకరం" అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

## వైభవ్ అతి త్వరలో జాతీయ జట్టుకు ఎంపికవుతాడు: సంగక్కర

ఐపీఎల్ 2026 టైటిల్ వేటలో రాజస్థాన్ రాయల్స్ చివరి మెట్టుపై బోల్తాపడినప్పటికీ.. క్వాలిఫయర్ 2 వరకు ఆ జట్టు యువ ఆటగాళ్లు ప్రదర్శించిన పోరాటపటిమపై ఆర్ఆర్ హెడ్‌కోచ్ కుమార సంగక్కర గర్వంగా ఫీలయ్యాడు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై ప్రశంసల జల్లు కురిపించాడు. 'టీమ్ఇండియా తరఫున ఆడేందుకు వైభవ్ సిద్ధంగా ఉన్నాడా?' అనే ప్రశ్న ఎదురవగా.. దానికి అతడు ఆసక్తికరమైన సమాధానమిచ్చాడు.ఓ ఆటగాడికి ఇంటర్నేషనల్ క్యాప్ అందేవరకు వారు దానికి అర్హులో కాదో కచ్చితంగా చెప్పలేమన్నాడు సంగక్కర. కానీ ఈ ఐపీఎల్‌లో సూర్యవంశీ ప్రపంచంలోని కొందరు అత్యుత్తమ బౌలర్లను చితకబాదడం చూశాక అవుననే సమాధానం చెప్పాల్సి వస్తుందన్నాడు. 'ఓ ఆటగాడు ఆడేంత వరకు అతడు సిద్ధంగా ఉన్నాడో లేదో చెప్పలేం. ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లపై వైభవ్ ప్రదర్శించిన ఆటతీరు చూస్తే.. ఎలాంటి సవాలునైనా స్వీకరించేందుకు అతను పూర్తి సిద్ధంగా ఉన్నాడనిపిస్తోంది. అతడికి అతి త్వరలోనే జాతీయ జట్టులోకి పిలుపు వస్తుందనే నమ్మకం నాకుంది. అంతటి పరిణతితో అతడి బ్యాటింగ్ సాగింది. ఈ సీజన్‌లో ఓపెనర్‌గా తన బాధ్యతను చాలా చక్కగా నెరవేర్చాడు వైభవ్' అని సంగక్కర అన్నాడు.'సూర్యవంశీ విషయంలో మా దగ్గర ఓ ప్రణాళిక ఉంది. మేం అతణ్ని ఎక్కువగా ఒత్తిడికి గురిచేయం. అతడు చాలా చక్కగా ప్రాక్టీస్ చేస్తాడు. బౌలర్లను అంచనా వేయడంలో వారి వీడియోలను చూసి, తనను తాను సిద్ధం చేసుకుంటాడు. కాబట్టి మేం అతణ్ని అనవసరమైన ఆలోచనలకు దూరంగా ఉంచాలనుకుంటున్నాం. అతడు ఇదే స్పష్టమైన అవగాహన, ధైర్యంతో ముమ్మందూ బ్యాటింగ్ కొనసాగించాలని కోరుకుంటున్నాం' అని శ్రీలంక మాజీ కెప్టెన్ చెప్పుకొచ్చాడు.ఈ ఐపీఎల్‌లో 16 మ్యాచ్‌ల్లో 776 పరుగులు సాధించిన సూర్యవంశీ.. ఆరెంజ్ క్యాప్‌తో ఈ సీజన్‌ను ముగించాడు. అయితే.. ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్(722), సాయి సుదర్శన్ (710).. వైభవ్‌ను అధిగమించే అవకాశం ఉంది.






# చిన్న నిర్మాతలను పట్టించుకోవడం లేదు

## నిర్మాత ధీరజ్ మొగిలినేని ఆసక్తికర వ్యాఖ్యలు



టాలీవుడ్‌లో ఇటీవల నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య కొనసాగుతున్న 'పర్సంటేజ్ విధానం' వివాదం పెద్ద చర్చగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు స్టార్ నిర్మాతలు కలిసి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను రాజమండ్రిలో కలవడం ఇండస్ట్రీలో ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ భేటీపై ఇప్పుడు నిర్మాత ధీరజ్ మొగిలినేని ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ నాగవంశీ, ఫైన్ స్ట్రీన్స్ సాహు గారపాటి, వృద్ధి సినిమాస్ వెంకట్ సతీశ్ కిలారు, ఎస్ఎల్వీ సినిమాస్ చెరుకూరి సుధాకర్ తదితర ప్రముఖ నిర్మాతలు పవన్ కళ్యాణ్‌తో సమావేశమయ్యారు. చిత్ర పరిశ్రమలో ప్రస్తుతం నెలకొన్న సమస్యలు, ముఖ్యంగా సింగిల్ స్క్రీన్ థియేటర్లలో 'పర్సంటేజ్ విధానం' అంశంపై చర్చించినట్లు సమాచారం.యితే ఈ భేటీలో చిన్న, మీడియం రేంజ్ నిర్మాతలకు ప్రాతినిధ్యం లభించలేదని నిర్మాత ధీరజ్ మొగిలినేని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో జరిగిన 'సమ్మర్ హాలిడేస్' సినిమా టీజర్ లాంచ్ కార్యక్రమంలో ఆయన ఈ విషయంపై స్పందించారు.'మాకు కూడా చాలా సమస్యలు ఉన్నాయి. రూ.100 కోట్లకు పైగా బడ్జెట్‌తో సినిమాలు తీసే పెద్ద నిర్మాతల సమస్యలు వేరు. చిన్న, మీడియం రేంజ్ సినిమాలు నిర్మించే నిర్మాతల సమస్యలు మరోలా ఉంటాయి. పవన్ కళ్యాణ్ గారిని కలిసేందుకు వెళ్లినప్పుడు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. మమ్మల్ని ఎవర్నీ పిలవలేదు. కేవలం వాళ్లే వెళ్లారు' అంటూ ధీరజ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తన అభిప్రాయాన్ని వివరించేందుకు ఆయన ఆసక్తికర ఉదాహరణ కూడా చెప్పారు. 'జూబ్లీహిల్స్‌లో 1000 గజాల ప్లాట్‌లో రూ.10 కోట్లతో ఇల్లు కట్టుకునేవారి సమస్యలు ఒకలా ఉంటాయి. మణికొండలో 250 గజాల ప్లాట్‌లో ఇల్లు కట్టుకునేవాడి సమస్యలు మరోలా ఉంటాయి. ఇద్దరూ ఇళ్లే కడుతున్నారు కానీ పరిస్థితులు, అవసరాలు వేరు. అలానే పెద్ద సినిమాలు తీసేవారి సమస్యలు వేరు.. చిన్న నిర్మాతల సమస్యలు వేరు' అని వ్యాఖ్యానించారు. ఇక ప్రస్తుతం జరుగుతున్న పర్సంటేజ్ వివాదంలో చిన్న నిర్మాతల ఇబ్బందులను ఎవరూ సరిగా అర్థం చేసుకోవడం లేదని ధీరజ్ అన్నారు. త్వరలోనే చిన్న, మీడియం రేంజ్ నిర్మాతలంతా కలిసి పవన్ కళ్యాణ్‌ను కలసి తమ సమస్యలను వివరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పైరసీ సమస్యపై కూడా ఆయన స్పందించారు. సినీ పరిశ్రమకు పైరసీ పెద్ద ముప్పుగా మారిందని, దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కూడా మాట్లాడేందుకు పవన్ కళ్యాణ్ సహకారం తీసుకుంటామని వెల్లడించారు.

# కలెక్షన్లే ముఖ్యమా- చరణ్ అభిప్రాయమేంటి?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న పెద్దిపై రిలీజ్ కు సిద్ధమవుతోంది. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతున్న ఆ చిత్రంతో మరోసారి తన యాక్టింగ్ లో కొత్త యాంగిల్ ను చూపించేందుకు చరణ్ రెడీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా బాక్సాఫీస్ నెంబర్ల ఇంపార్టెన్స్ పై చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. కలెక్షన్లు ఒక నటుడి కెరీర్ లో కీలక పాత్ర పోషిస్తాయని ఒప్పుకున్న చరణ్.. అవే సక్సెస్ కు ఏకైక మెజర్మెంట్ కాదని స్పష్టం చేశారు. ప్రమోషన్స్ లో భాగంగా ఢిల్లీలో మాట్లాడిన చరణ్.. ప్రస్తుతం సినీ ఇండస్ట్రీ పూర్తిగా బాక్సాఫీస్ నంబర్ల చుట్టూనే తిరుగుతోందని తెలిపారు. ఒక సినిమా ఎంత వసూలు చేసింది? తొలి రోజు ఎంత కలెక్షన్ సాధించింది? ఓపెనింగ్ రికార్డులు ఎలా ఉన్నాయి? వంటి అంశాలపైనే ప్రధాన చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. అయితే సినిమా విజయాన్ని కేవలం నెంబర్స్ తో మాత్రమే మెజర్ చేయడం సరైన విధానం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. "మంచి బాక్సాఫీస్ నంబర్లు వచ్చినప్పుడు నెక్ట్ సినిమాల్లో మరిన్ని ప్రయోగాలు చేయడానికి అవకాశం ఉంటుంది. నిర్మాతలు కూడా కొత్త కథలకు, కొత్త తరహా పాత్రలకు ముందుకు వస్తారు. అందుకే కలెక్షన్లు ముఖ్యమే. కానీ అవే మొత్తం కాదు" అంటూ చరణ్ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో కలెక్షన్ల గురించే ఎక్కువ చర్చ జరుగుతున్న వేళ ఆయన కామెంట్స్.. ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇటీవల కాలంలో భారీ బడ్జెట్ చిత్రాలకు తొలిరోజు వసూళ్లు కీలకంగా మారాయి. స్టార్ హీరోల సినిమాలకు ప్రీ రిలీజ్ బిజినెస్, ఓటీటీ హక్కులు, ఓపెనింగ్ డే రికార్డులు వంటి అంశాలు ముందుగానే నెట్టింట హాట్ టాపిక్ గా మారుతున్నాయి. దీంతో కథ, కంటెంట్, యాక్టింగ్ కంటే నెంబర్స్ కే ఎక్కువ ఇంపార్టెన్స్ దక్కుతుందనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. అందుకే చరణ్ కామెంట్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. సినిమా హిట్ అవ్వడం ద్వారా నటుడికి వచ్చే లాభం కేవలం మార్కెట్ పెరగడమే కాదు.. కొత్త తరహా కథలు ఎంచుకునే ధైర్యం కూడా వస్తుందని చరణ్ కామెంట్స్ లో క్లియర్ గా తెలుస్తోంది. ఒకవేళ వరుస విజయాలు ఉంటే దర్శకులు, నిర్మాతలు కూడా రిస్క్ తీసేందుకు సిద్ధమవుతారని, దాంతో విభిన్న కథలకు అవకాశం లభిస్తుందన్నది ఆయన ఫీలింగ్. ఇది ఒక నటుడి కెరీర్ గ్రోత్ కు కూడా ఉపయోగపడుతుందని చెప్పాలి. ఫ్యాన్ బాయ్ డైరెక్షన్ పై హైప్ మరోవైపు ప్రేక్షకుల్లో కూడా ఇప్పుడు కంటెంట్ పై అవగాహన పెరిగింది. మంచి కథ ఉంటే చిన్న సినిమాలను కూడా ఆదరిస్తున్నారు. పెద్ద ఎత్తున ఓపెనింగ్స్ వచ్చిన ప్రతి సినిమా క్లీన్ హిట్ సాధించకపోవచ్చు. అదే విధంగా స్లోగా స్టార్ట్ అయిన కొన్ని సినిమాలు తర్వాత భారీ విజయాలు సాధించిన ఉదాహరణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో బాక్సాఫీస్ నెంబర్స్ తో పాటు ప్రేక్షకుల రెస్పాన్స్ ముఖ్యమనే ఫీలింగ్ గట్టిగా వినిపిస్తోంది. ఏదేమైనా బాక్సాఫీస్ వసూళ్లు అవసరమే అయినప్పటికీ.. అవే విజయానికి మెజర్మెంట్ కాదన్న చరణ్ వ్యాఖ్యలు మాత్రం హాట్ టాపిక్ గా మారాయి.

# గన్ షాట్స్ కంటే డైలాగ్స్ హైలైట్ అవుతాయా?

టాలీవుడ్‌లో గ్లింప్స్ వీడియోలకి ఒక బెంచ్‌మార్క్ సెట్ చేసిన సినిమా పవన్ కళ్యాణ్ 'ఓజీ'. ఆ రేంజ్ ఇంపాక్ట్‌ని మళ్లీ చూపించే గ్లింప్స్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తుండగా.. ఇప్పుడు నటసింహం నందమూరి బాలకృష్ణ 'ఔఃఐ 111' ఆ రికార్డులను బద్దలు కొట్టడానికి రెడీ అవుతోంది. ఈ జూన్ 10న బాలయ్య పుట్టినరోజు కానుకగా రాబోతున్న ఫస్ట్ గ్లింప్స్ ట్రీట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఒక వీరాభిమాని అయిన దర్శకుడు సినిమా తీస్తే ఎలా ఉంటుందో చూపించడానికి గోపీచంద్ మలినేని సిద్ధమవ్వడమే దీనికి కారణం. లొకేషన్ ఒకటే.. ఇంపాక్ట్ మారేనా?: పవన్ కళ్యాణ్ 'ఓజీ' గ్లింప్స్‌లో ముంబై పోర్ట్ బ్యాక్‌డ్రాప్‌ను దర్శకుడు సుజీత్ చాలా స్టైలిష్‌గా, డార్క్ షేడ్‌లో చూపించి మైండ్ బ్లాక్ చేశారు. ఇప్పుడు ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే.. బాలయ్య 111 టీమ్ కూడా అదే ముంబై లొకేషన్లలో బిజీగా ఉంది. ఇక ఈ సినిమా కూడా గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లోనే వస్తుండటంతో.. 'ఓజీ' తరహాలోనే సాలిడ్ అండ్ పవర్‌ఫుల్ విజువల్స్‌తో గోపీచంద్ మలినేని థియేటర్లలో పూనకాలు తెప్పిస్తారా అని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. ఫ్యాన్ బాయ్ డైరెక్షన్.. పూనకాలు లోడింగ్: ఈ సినిమాకు గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నారు.



బాలయ్యతో ఇప్పటికే 'వీరసింహారెడ్డి' లాంటి బ్లాక్‌బస్టర్ కొట్టిన గోపీచంద్.. పక్కా ఫ్యాన్ బాయ్ డైరెక్టర్. ఒక అభిమానిగా తన హీరోని స్క్రీన్ మీద ఎలా చూడాలనుకుంటాడో.. ప్రేక్షకులకు కూడా అదే రేంజ్ విజువల్ ట్రీట్ ఇస్తాడు. బాలయ్య మాస్ ఇమేజ్‌ని, ముంబై మాఫియా బ్యాక్‌డ్రాప్‌ను ఆయన ఎలా ఎలివేట్ చేయబోతున్నాడనే క్యూరియాసిటీ అందరిలోనూ విపరీతంగా పెరిగిపోయింది. గన్ షాట్స్ వర్సెస్ పవర్‌ఫుల్ డైలాగ్స్: 'ఓజీ' గ్లింప్స్‌లో గన్ షాట్స్, బ్లడ్ షేడ్ బాగా హైలైట్ అయ్యాయి. కానీ, బాలయ్య గ్లింప్స్‌లో అంతకు మించిన సర్‌ప్రైజ్ ఉండబోతోందని టాక్. ఇక్కడ గన్ షాట్స్ కంటే బాలయ్య చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీనే మెయిన్ హైలైట్ కానుందట. ఇక బాలయ్య నోట ముంబై గ్యాంగ్‌స్టర్ రేంజ్ డైలాగులు పడితే, థియేటర్లలో ఫ్యాన్స్ సీట్లలో కూర్చోవడం కష్టమే! థమన్ బీజీఎం మ్యాజిక్: ఈ సినిమాకు కూడా మ్యూజిక్ డైరెక్టర్ థమనే వర్క్ చేస్తుండడం విశేషం. ఇప్పటికే బాలయ్యకు 'అఖండ', థంపింగ్ మ్యూజిక్ ఈ గ్లింప్స్‌ను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లడం ఖాయం అని ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయారు. ఒక పెద్ద హీరోని, మరో ఫ్యాన్ బాయ్ డైరెక్టర్ హ్యాండిల్ చేస్తే వచ్చే కిక్కే వేరు. ఆ నమ్మకంతోనే బాలయ్య ఫ్యాన్స్ 'హిట్ కన్ఫామ్' అనే ధీమాతో ఉన్నారు.



# దృశ్యం 3 లో నర్స్.. ఆమె బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్!

చదువుకు కాదేది అనర్హం అని నిరూపిస్తున్నారు కొంతమంది సెలబ్రిటీలు.. ముఖ్యంగా సాయి పల్లవిని మొదలుకొని శ్రీలీల వరకు ఇలా కొంతమంది హీరోయిన్లు ఒకవైపు సెట్లో సందడి చేస్తూనే.. మరొకవైపు అదే సెట్ లో విరామం దొరికితే పుస్తకాలతో కుస్తీలు పడి నేడు పట్టభద్రులు అవుతున్నారు. ముఖ్యంగా కొంతమంది డిగ్రీలు, బీటెక్లు చేసి సినిమా రంగంలోకి అడుగుపెడితే.. మరికొంతమంది ఎంబీబీఎస్ ఒకవైపు చదువుకుంటూనే మరొకవైపు సినిమాలలో నటీనటులుగా కొనసాగుతున్నారు. ఇక ఇలా సినిమాలలో నటిస్తూ మరొకవైపు తమ వైద్య విద్యను పూర్తి చేస్తున్నారు చీ ంటబ ఎఎ అలాంటి వారిలో శ్రీ లీలా కూడా ఒకరు. తన అద్భుతమైన నటనతో, మాస్ స్టెప్పులతో తెరపై సందడి చేసిన ఈ ముద్దుగుమ్మ.. ఇటీవల ఎంబిబిఎస్ లో డిగ్రీ పట్టాను కూడా అందుకొని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో బ్యూటీ కూడా చేరిపోయింది. ఒకప్పుడు చైల్డ్ ఆర్టిస్ట్ గా తన కెరీర్ మొదలుపెట్టి.. తెరపై తన ముద్దుముద్దు మాటలతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. ఆ తర్వాత పలు యాడ్స్ లో కూడా నటించింది. ఒకవైపు సీరియల్స్ , మరొకవైపు వాణిజ్య ప్రకటనలలో కనిపించి తన ప్యాషన్ నిరూపించుకున్న ఈమె.. చదువు, సినిమా రెండూ కావాలి అంటూనే వైద్య విద్యను పూర్తి చేసింది. ఇప్పుడు నటిగా అవతరించి తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని అలరిస్తోంది. అసలు విషయంలోకి వెళ్తే మలయాళ సూపర్ హిట్ మూవీ దృశ్యం ఫ్రాంచైజీలో భాగంగా దృశ్యం3 తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.జీతూ జోసెఫ్ దర్శకత్వంలో సూపర్ హిట్ థ్రిల్లర్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా మిక్స్డ్ టాక్ సొంతం చేసుకుంది. మోహన్ లాల్, ఎస్తేర్ అనిల్, మీనా, కళాభవన్ సజోన్ , సిద్ధిక్, మురళీ గోపి తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ సినిమా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. కేవలం 58 గంటల్లో 100 కోట్లు రాబట్టిన ఈ సినిమా ఏడు రోజుల్లో 200 కోట్లు రాబట్టి ఫ్రాంచైజీలో అత్యధిక వసూలు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇకపోతే ఈ సినిమాలో నర్సు పాత్రలో కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంది శ్రద్ధా గోకుల్.ఇక ఈ సినిమాలో నర్స్ గా కనిపించి తన అద్భుతమైన స్క్రీన్ ప్రెజెంట్స్ తో శ్రేయ పాత్రలో అందరినీ ఆకట్టుకున్న ఈమె.. నిజ జీవితంలో డాక్టర్ అని తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు.. ఈ నేపథ్యంలోనే ఆమె బ్యాక్ గ్రౌండ్ గురించి ఆరా తీస్తున్నారు. మరి అసలు విషయంలోకి వెళ్తే.. మలయాళం లో వచ్చిన హలో కుట్టి చేతన్ సీరియల్ ద్వారా చిన్నతనంలోనే చైల్డ్ ఆర్టిస్ట్ గా తన ప్రయాణాన్ని మొదలుపెట్టి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన శ్రద్ధా సూపర్ డాన్సర్ జూనియర్ అనే డాన్సర్ రియాల్టీ షోలో పాల్గొని తన టాలెంట్ తో జడ్జెస్ ను మెప్పించింది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**